# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 224 (కాంప్లిమెంటరీ కాపీ) 3-5 - 2024    పేజీలు : 12

Digital Edition




# పాక్ నేతలు కాంగ్రెస్ కోసం ప్రార్థించాలి: పీఎం మోదీ

కాంగ్రెస్ గెలుపు కోసం పాక్ ఆరాటం
గుజరాత్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ ఆరోపణ
కాంగ్రెస్ హయంలోనే బ్యాంకులు లూటీ
రాజ్యాంగాన్ని సైతం రెండుగా చేసిన పార్టీ అది
360 ఆర్టికల్ ను రద్దు చేసి ఒకే రాజ్యాంగాన్ని
తెచ్చానన్న మోదీ వివరాలు 2లో



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ (ప్రతినిధి, మే 2) :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో ఇవాళ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పేర్కొన్నారు..



### ఎవరికోసమీ బుజ్జగింపులు!

## షరియా ఆధారంగా దేశం నడవాలా? అమిత్ షా

ముస్లింల పక్షపాతిగా మారిన కాంగ్రెస్
వ్యక్తిగత చట్టాలను ప్రోత్సిహిస్తున్నారు
కాంట్రాక్టుల కోసం మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తారా
ప్రజల ఆస్తుల నుంచి సంపద ఎలా సృష్టిస్తారు
కాంగ్రెస్ పార్టీని సూటిగా ప్రశ్నించిన అమిత్ షా
గ్రాండ్ ఓల్డ్ పార్టీని తీవ్ర-వామపక్షానికి అప్పగించేంశారు
రాహుల్ గాంధీ ఆలోచనా ధోరణి ఏమిటో తెలుస్తోంది
యూనిఫాం సివిల్ కోడ్‌ని మేము ప్రస్తావించాం
మా మేనిఫెస్టో ఏమిటో మోదీజి స్పష్టంగా చెప్పారు
వారి మేనిఫెస్టోని అవుట్ సోర్సింగ్ ఇచ్చారన్న అమిత్‌షా వివరాలు 2లో

## బీజేపీ కనుసన్నుల్లోనే ఈసీ పని చేస్తోంది.. కేటీఆర్



మోదీ, అమిత్ షా మత వైషమ్యాలను రెచ్చగొట్టేలా మాట్లాడినా ఈసీ చర్య తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మోదీ దారుణంగా మాట్లాడినా ఈసీ కనీసం స్పందించలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశాన్ని కేటీఆర్ నిర్వహించారు.



### తెలంగాణలో బిజెపి ఆటలు సాగనివ్వబోం

## కేసులకు భయపడేదే లేదు :రేవంత్ రెడ్డి

బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లోక్?సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్?లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు. ఢిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు. వివరాలు 2లో




## భగ భగల భానుడు! ఏడు గంటలకే సుర్రు సుర్రు

46, 45, 44, 43, 42.. ఇవి పరీక్షల్లో స్టూడెంట్స్ ఉత్తీర్ణత సాధించిన వివరాలు కావు.. వేసవిలో సూరీడు దంచికొడుతున్న ఎండల రికార్డులు. ఈ రికార్డు కాస్త మరో మూడు, నాలుగు రోజుల్లో బ్రేక్ అయ్యే ప్రమాదం ఉంది. టెంపరేచర్లు 49 డిగ్రీలకు చేరనున్నాయని, పగటి పూట భగ భఘ మంటలు ఖాయమని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పకృతి ప్రకోపం చూపిస్తోంది. భూమ్మీద వేసవి సెగలను తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. భానుడి భగభగలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఉదయం 7గంటలకే ఎండ చుర్రుమంటోంది.

వీధుల్లోకి రావటానికి జనం భయపడిపోతున్నారు. ఏ రోజుకారోజు పొట్ట చేత్తో పట్టుకని పనులకు వెళ్లే కూలీనాలీ జనం ఉస్సూరు మంటున్నారు.

పలువురు దాతలు ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే నీళ్ల కుండలు ఖాళీ అవుతున్నాయి. వివరాలు 2లో పదేళ్ల కిందటి వేసవి టెంపరేచర్ల రికార్డు పునరావృతం అయ్యింది.



### కూటమి అధకారంలోకి

## వస్తే పాలకొండను బంగారు కొండ చేస్తా : పవన్ కళ్యాణ్

పాలకొండ : సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలని.. తెగించి పోరాడాలని.. 1960లో బామిని మండలంలో దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర యువత తిరగబడిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఆరోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పాలన్నారు. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదని.. తప్పు జరిగినప్పుడు ఎదురించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు.. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరగబడాలన్నారు. వివరాలు 2లో

## పాక్ నేతలు కాంగ్రెస్ కోసం ప్రార్థించాలి: పీఎం మోదీ

కాంగ్రెస్ గెలుపు కోసం పాక్ ఆరాటం
గుజరాత్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ ఆరోపణ
కాంగ్రెస్ హాయంలోనే బ్యాంకులు లూటీ
రాజ్యాంగాన్ని సైతం రెండుగా చేసిన పార్టీ అది
360 ఆర్టికల్ ను రద్దు చేసి ఒకే రాజ్యాంగాన్ని తెచ్చానన్న మోదీ

%ఆనంద్ నగర్ %-% గుజరాత్ %-% గత 60 ఏళ్లుగా బ్యాంకులను కాంగ్రెస్ కబ్జా చేసిందని ఆరోపించారు ప్రధాని మోదీ. గుజరాత్‌లోని ఆనంద్ నగర్ లో నేడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ, ప్రైవేటు బ్యాంకులను ప్రభుత్వం బ్యాంకులుగా మార్చి 60 ఏళ్లుగా కాంగ్రెస్ నేతలు దోచుకున్నారంటూ మండి పడ్డారు. తాను రాకముందు ఈ దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండేవారన్నారు. కాశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేయడానికి కాంగ్రెస్ అనుమతించలేదని, .. ఆర్టికల్ 370 గోడలా కూర్చుందన్నారు. సర్దార్ పటేల్ భూమి నుంచి వచ్చిన తాను అడ్డుగోడలా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేశానని చెప్పుకొచ్చారు. ఇక, కాశ్మీర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి, భారత రాజ్యాంగాన్ని అమలు చేశానని చెప్పారు.

%కాగా, ఒకప్పుడు ఉగ్రవాదులను ఎగుమతి చేసిన దేశం (పాకిస్థాన్) ఇప్పుడు పిండిని దిగుమతి చేసుకోవడానికి ఇంటింటికీ తిరుగుతోందన్నారు. అలాగే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన ప్రధాని నేడు భారతదేశంలో కాంగ్రెస్ బలహీనపడుతోందన్నారు. తమాషా ఏమిటంటే ఇక్కడ కాంగ్రెస్ చచ్చిపోతోందని.. అక్కడ పాకిస్థాన్ ఏడుస్తోందని అన్నారు. . ఇప్పుడు పాక్ నేతలు కాంగ్రెస్ కోసం ప్రార్థించాలి అని ఆయన చెప్పుకొచ్చారు. యువరాజు (రాహుల్ గాంధీ)ను ప్రధానమంత్రిని చేసేందుకు పాక్ ఉవ్విళ్లూరుతోందంటూ ఆరోపించారు. పాకిస్థాన్‌కు కాంగ్రెస్‌కు మధ్య ఉన్న ఈ భాగస్వామ్యం ఇప్పుడు పూర్తిగా బట్టబయలైంది అని ప్రధాన మంత్రి వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ (ప్రతినిధి, మే 2) :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో ఇవాళ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పేర్కొన్నారు..

%మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు దీపాదాస్ మున్షీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, అల్లోల గౌతమ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు ఉన్నారు.

## భగ భగల భానుడు! ఏడు గంటలకే సుర్రు సుర్రు

46, 45, 44, 43, 42.. ఇవి పరీక్షల్లో స్టూడెంట్స్ ఉత్తీర్ణత సాధించిన వివరాలు కావు.. వేసవిలో సూరీడు దంచికొడుతున్న ఎండల రికార్డులు. ఈ రికార్డు కాస్త మరో మూడు, నాలుగు రోజుల్లో బ్రేక్ అయ్యే ప్రమాదం ఉంది. టెంపరేచర్లు 49 డిగ్రీలకు చేరనున్నాయని, పగటి పూట భగ భఘ మంటలు ఖాయమని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పకృతి ప్రకోపం చూపిస్తోంది. భూమ్మీద వేసవి సెగలను తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. భానుడి భగభగలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఉదయం 7గంటలకే ఎండ చుర్రుమంటోంది. వీధుల్లోకి రావటానికి జనం భయపడిపోతున్నారు. ఏ రోజుకారోజు పొట్ట చేత్తో పట్టుకని పనులకు వెళ్లే కూలీనాలీ జనం ఉస్సూరు మంటున్నారు. పలువురు దాతలు ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే నీళ్ల కుండలు ఖాళీ అవుతున్నాయి. పదేళ్ల కిందటి వేసవి టెంపరేచర్ల రికార్డు పునరావృతం అయ్యింది.

హై లెవల్‌కి చేరిన టెంపరేచర్లు
రాత్రి పదిగంటలు దాటినా తగ్గని వడగాలి
పదేళ్ల నాటి చరిత్ర పునరావృతం
తెలంగాణలోని నల్గొండ జిల్లాలో మంటలు
గుడాపూర్‌లో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
ఏపీలోని పల్నాడులోనూ అత్యధికం
6వ తేదీ వరకూ ఇదే తీవ్రత ఉంటుంది
బయటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

ఆంధ్రప్రభ స్మార్ట్, హైదరాబాద్ ప్రతినిధి: ప్రస్తుతం పదేళ్ల కిందటి హైయ్యెస్టు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. పలు జిల్లాలు నిప్పులకొలిమిని తలపిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు మరో 4 రోజుల్లో 49కి చేరొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం బయటకు రావాలంటే జంకుతున్నారు. రాత్రి పది గంటలకూ వడగాలి వెచ్చదని తగ్గటం లేదు. దీంతో జనం ఇళ్ల నుంచి కనీసం బయటకు రావటం లేదు.

తెలంగాణలో తల్లడిల్లుతున్న జనం

తెలంగాణలోని నల్గొండ జిల్లాలో గురువారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మధ్యాహ్నం 12 గంటల వరకు గుడపూర్‌లో 46.6 , చందూర్‌లో 46.5, తిమ్మాపూర్‌లో 46.4 (నల్గొండ), వెల్గటూర్ 46.4 (జగిత్యాల), ముత్తారం 46.4 (పెద్దపల్లి), మంగంపేట్ 46.5 (ములుగు), భద్రాచలం 46.5 (భద్రద్రి కొత్తగూడెం), మహబూబ్ బాద్, వనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట్, నాగర్ కర్నూల్, మునగాల 46.5 (సూర్యాపేట్), ఖానాపూర్ 46.4 , వైరా 46.4 (ఖమ్మం) ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నిజామాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీస్తున్నాయి .

### ఏపీలో జనం బేజారు

పల్నాడు జిల్లా కొప్పునూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తిరుపతి జిల్లాలోని మంగనెల్లూరులో 46, ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో 45.8 డిగ్రీలు, నంద్యాల జిల్లా బనగానపల్లె, నెల్లూరు జిల్లా మర్రిపాడులో 45.7 డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పదేళ్ల తర్వాత చిత్తూరు జిల్లా కొత్తపల్లిలో 45.6, ప్రకాశం జిల్లా ఎంద్రవల్లిలో 45.5, కడప జిల్లా సింహాద్రిపురంలో 44.9, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 44.6 , అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 44.5, కర్నూలు జిల్లా పంచలింగాలలో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది . రాష్ట్రంలోని 21 జిల్లాలో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం. రేపు (శుక్రవారం) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలోని 265మండలాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏప్రిల్ 30వ తేదీ ఉష్ణోగ్రతల్లో పదేళ్ల కాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే 4 రోజుల్లో ఎండ తీవ్రత కొనసాగుతుందని, వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

### ఈ నాలుగు రోజులూ జాగ్రత్త.. బయటకు రావొద్దు

మే నెలలో మరింత అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని సూచించింది. ఈ నెల 6వ తేదీ వరకు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ సూచించింది. మే 4వ తేదీ వరకు జార?ండ్‌లో.. మే 3వ తేదీ వరకు కేరళ, తమిళనాడులో ఎండల తీవ్రత ఉంటుంది. మే 5వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్, ఒడిశా, గుజరాత్, మహారాష్ట్రలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.

### విస్తరించిన ద్రోణి.. ఉరుములు, మెరుపులతో వానలు

ఈశాన్య బంగ్లాదేశ్‌పై తుపాన్ ప్రభావం ఉంది. బీహార్ నుంచి నాగాలాండ్ వరకు ద్రోణి విస్తరించి ఉంది. ఈశాన్య అసోం మీద తుఫాన్ ప్రభావం ఉంది. బంగాళాఖాతం నుంచి ఈశాన్య భారతదేశం వరకు బలంగా వీస్తున్నాయి. దీంతో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాల, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని అధికారులు వివరించారు.

## ఎవరికోసమీ బుజ్జగింపులు! షరియా ఆధారంగా దేశం నడవాలా? అమిత్ షా

ముస్లింల పక్షపాతిగా మారిన కాంగ్రెస్
వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తున్నారు
కాంట్రాక్టుల కోసం మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తారా
ప్రజల ఆస్తుల నుంచి సంపద ఎలా సృష్టిస్తారు
కాంగ్రెస్ పార్టీని సూటిగా ప్రశ్నించిన అమిత్ షా
గ్రాండ్ ఓల్డ్ పార్టీని తీవ్ర-వామపక్షానికి అప్పగించేంశారు
రాహుల్ గాంధీ ఆలోచనా ధోరణి ఏమిటో తెలుస్తోంది
యూనిఫాం సివిల్ కోడ్‌ని మేము ప్రస్తావించాం
మా మేనిఫెస్టో ఏమిటో మోదీజి స్పష్టంగా చెప్పారు
వారి మేనిఫెస్టోని అవుట్ సోర్సింగ్ ఇచ్చారన్న అమిత్‌షా

%కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో తయారీని, మైనారిటీలు, వామపక్షాలకు చెందిన వ్యక్తులకు అవుట్‌సోర్స్ చేసినట్లు కనిపిస్తోంది. వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తూ, దేశాన్ని తిరిగి బుజ్జగింపు రాజకీయాలకు తీసుకెళ్లేందుకు గ్రాండ్ ఓల్డ్ పార్టీ.. యత్నిస్తోందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పలు అంశాలను వెల్లడించారు. బీజేపీ తనకు వ్యతిరేకంగా పోటీ చేసే వారి ఉద్దేశాలను బహిర్గతం చేయడానికి మేనిఫెస్టో అంశాన్ని లేవనెత్తిందని తెలిపారు.

షరియా ఆధారంగా దేశం నడవాలా?

"చెప్పండి, ఈ కాలంలో ఏదైనా రాజకీయ పార్టీ వ్యక్తిగత చట్టాల గురించి మాట్లాడగలదా? షరియా ఆధారంగా దేశం నడుస్తుందా? ఒకవైపు మా మేనిఫెస్టోలో, మన సంకల్ప్ పత్రంలో యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావడం గురించి మాట్లాడుతున్నాం. మేము వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తామని కాంగ్రెస్ చెబుతోంది. ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి కాంగ్రెస్ సమాధానం చెప్పాలి' అని షా అన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర ఉందన్న ప్రధాని మోదీ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, హెూంమంత్రి ఇలా అన్నారు: "దేశంలోని కాంట్రాక్టుల కోసం, మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తామని వారు చెబుతున్నారు. ఎవరు మొదటి అత్యల్పం, గత పనితీరు ఏమిటి, వారికి పని చేయగల సామర్థ్యం ఉందా లేదా, దీని ఆధారంగా లేదా మతం ఆధారంగా ఒప్పందాలు నిర్ణయిస్తారా? దేశాన్ని ఎలా నడపాలనుకుంటున్నారు? దేశ ప్రజలే నిర్ణయించాలి. చాలా కాలం తర్వాత మోదీజీ దేశాన్ని బుజ్జగింపు రాజకీయాల నుంచి బయటికి తీశారు. కాంగ్రెస్‌కు గెలుస్తామన్న విశ్వాసం లేనందున వారు దాన్ని మళ్లీ అదే దిశలో తీసుకెళ్లాలనుకుంటున్నారు అని షా స్పష్టం చేశారు.

ఆ విషయంలో ఎలాంటి సందగ్ధితా లేదు..

మైనారిటీలకు పంపిణీకి వనరులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై ఎలాంటి సందిగ్ధతా లేదని షా అన్నారు. "ఈ దేశంలోని వనరులపై మైనారిటీలకు, మైనారిటీలలో, ముఖ్యంగా ముస్లింలకు మొదటి హక్కు ఉందని నాటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటన చేశారు. సంపద పంపిణీ విషయానికి వస్తే, అది వనరుల నుంచి మాత్రమే వస్తుంది. ప్రజల ఆస్తులను తీసుకుని ప్రభుత్వం సంపదను పంపిణీ చేస్తుంది. ఇది నిజం కాకపోతే, దీని అర్థం ఏమిటో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని షా కోరారు.

వారి మేనిఫెస్టో మైనారిటీ, తీవ్ర-వామపక్షాలే చేసి ఉంటాయి..

ప్రజల సామాజిక-ఆర్థిక స్థితిని నిర్ణయించడానికీ, తదనుగుణంగా సంపదను పునర్విభజన చేయడానికి సంబంధించి కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఆలోచన అయిన దేశవ్యాప్త ఎక్స్-రే అంశంపై హెూంమంత్రి అమిత్ షా ఇలా అన్నారు.. "అది ఆయన ఆలోచన. ఆ పాత పార్టీ తన మేనిఫెస్టో తయారీని మైనారిటీలకు, తీవ్ర-వామపక్షాలకు చెందిన వ్యక్తులకు అవుట్‌సోర్స్ చేసిందని నేను భావిస్తున్నాను" అని అభిప్రాయాన్ని వెల్లడించారు.

## తెలంగాణలో బిజెపి ఆటలు సాగనివ్వబోం: కేసులకు భయపడేదే లేదు :రేవంత్ రెడ్డి

బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లోక్?సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్?లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు. దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని ఆయన దుయ్యబట్టారు. రైతుల పోడు భూముల సమస్యలపై కేసీఆర్ దృష్టి పెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఇక్కడి ప్రాంతంలో విద్యాభివృద్ధికి బీజేపీ ఎటువంటి కృషి చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో గోండులకు బీజేపీ స్థానం ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గోండులు, లంబాడ హక్కులను కాపాడలేదని మండిపడ్డారు. ఇంతవరకు ఆదిలాబాద్ లోక్‌సభ టికెట్‌ను మహిళలకు ఏ పార్టీ ఇవ్వలేదని, తొలిసారిగా ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను మహిళలకు కేటాయించినట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు.

సామాన్య ప్రభుత్వ ఉద్యోగికి ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆత్రం సుగుణ పోరాడుతోందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ అంటేనే తనకు ప్రత్యేకమైన అభిమానమని, తాను సీఎం కాగానే తొలి సంతకం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో సీసీఐ మూతపడినా, కేసీఆర్, మోదీ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. పదేళ్లు మోదీ, కేసీఆర్ అధికారంలో ఉన్నా ఆదిలాబాద్‌కు ఏం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామన్నారు.

రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 1881 నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు లెక్కిస్తున్నామని, 2021లో జనాభా లెక్కించాల్సి ఉన్నా బీజేపీ లెక్కించలేదని పేర్కొన్నారు. 2021లో జనాభాను లెక్కించకుండా అమిత్‌షా కుట్ర చేశారని, రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతో 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు.

రిజర్వేషన్లు రద్దు చేయాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలంటే 50 శాతం రాష్ట్రాలు ఒప్పుకోవాలని, రిజర్వేషన్ల రద్దు కోసమే 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాలను పడగొట్టారని మండిపడ్డారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు, రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుందని, రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేయాలని బీజేపీ చూస్తోందన్నారు.

రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ మార్పుపై మాట్లాడుతున్నా అని తనపై అమిత్‌షా కేసు పెట్టించారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ తనపై 200 కేసులు పెట్టినా భయపడలేదని, కేసులుపెట్టి మెదీ నన్ను బెదిరించగలరా? ఆయన ప్రశ్నించారు. దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని, బీజేపీ ఆటలు సాగవని స్పష్టం చేశారు. బీజేపీ చేసే కుట్రలను అడ్డుకుంటానన్నారు. రాష్ట్రానికి బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగితే, మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని, తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు.

## బీజేపీ కనుసన్నుల్లోనే ఈసీ పని చేస్తోంది.. కేటీఆర్

మోదీ, అమిత్ షా మత వైషమ్యాలను రెచ్చగొట్టేలా మాట్లాడినా ఈసీ చర్య తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మోదీ దారుణంగా మాట్లాడినా ఈసీ కనీసం స్పందించలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశాన్ని కేటీఆర్ నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ొ% స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుందని, బీజేపీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మోదీ దారుణంగా మాట్లాడినా కనీసం ఈసీ స్పందించలేదన్నారు. 20 వేల పైచిలుకు ప్రజలు ఈసీకి ఫిర్యాదు చేసిన కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా భయపడి నడ్డాకు లేఖ రాశారన్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శ్రీరాముని బొమ్మ పట్టుకొని ప్రచారం చేశారని ఫిర్యాదు చేసిన చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల పక్షాన మాట్లాడితే కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం విధించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డిపై ఈసీకి బీఆర్ఎస్ ఎనిమిది ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని తెలిపారు. కేసీఆర్ రోడ్ షోలకు వస్తున్న స్పందన చూసి కాంగ్రెస్, బీజేపీకు నిద్ర పట్టలేదని పేర్కొన్నారు. ఈసీకి ఎన్ని ఫిర్యాదులు చేసినా గోడకు మొరపెట్టుకున్నట్లు ఉందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు 12 ఎంపీ సీట్లు వస్తాయని కాంగ్రెస్, బీజేపీ సర్వేల్లో తేలింది. కేసీఆర్ విషయంలో ఈసీ ఆగమేఘాలపై నోటీసు ఇచ్చారు. రైతుల దుస్థితి చూసి బాధతో భావోద్వేగంతో కేసీఆర్ సిరిసిల్లలో మాట్లాడారన్నారు. ప్రజలు, రైతులు, నేతన్నల తరఫున మాట్లాడిన కేసీఆర్ గొంతును నొక్కారని, సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఈసీకి ప్రవచనాలు, సూక్తులుగా వినిపిస్తున్నాయన్నారు. ఈసీకి మొత్తం 27 ఫిర్యాదులు ఇచ్చాం.. కేవలం కొండా సురేఖను మాత్రమే మందలించారన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే బీజేపీ, కాంగ్రెస్‌కు దడపుట్టిందన్నారు. కేసీఆర్ వాస్తవాలు చెబుతుంటే తట్టుకోలేక ఇలా చేస్తున్నారన్నారు.

## కూటమి అధకారంలోకి వస్తే పాలకొండను బంగారు కొండ చేస్తా : పవన్ కళ్యాణ్

పాలకొండ : సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలని.. తెగించి పోరాడాలని.. 1960లో బామిని మండలంలో దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర యువత తిరగబడిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఆరోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పాలన్నారు. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదని.. తప్పు జరిగినప్పుడు ఎదురించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు.. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరగబడాలన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో నిర్వహించిన వారాహి విజయయాత్ర సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. ప్రసంగం మధ్యలో అక్కడే సీఎం జగన్ హెూర్డింగ్ ఉండడాన్ని పవన్ కళ్యాణ్ గమనించారు. ఆ హెూర్డింగ్ పై జగన్ బొమ్మతో పాటు కలలు నిజం చేయడానికి%ొ% జగన్ కోసం సిద్ధం అని రాసి ఉంది. కెమెరా అటు తిప్పండయ్యా%ొ% అంటూ పవన్ ఆ హెూర్డింగ్ ను చూపించారు.

కలలు నిజం చేయడానికి అంట%ొ% మెగా డీఎస్సీ ఇచ్చి మీ కలలు నిజం చేశాడా? ఉపాధి అవకాశాలు కల్పించాడా? ఎస్టీ సబ్ ప్లాన్ ఇచ్చాడా? అంటూ ప్రశ్నించారు. మహా మల్లయోధుడు కోడి రామ్మూర్తి ఇక్కడి వీరఘట్టం నుంచే వచ్చారని, ఒంటి చేత్తో గొలుసులను తెంపేవారని పవన్ కీర్తించారు. ఇక్కడ కోడి రామ్మూర్తి స్ఫూర్తి ఉన్న యువత ఉన్నారు%ొ% కానీ జగన్ కానీ, ఇక్కడున్న వైసీపీ నేతలు కానీ యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కావాలి అని అడిగారా? అని ప్రశ్నించారు.మరెందుకయ్యా%ొ% ఆ పోస్టర్%ొ% సిద్ధం సిద్ధం అంటూ%ొ% ఏం కలలు నిజం చేస్తాడు? అంటూ ధ్వజమెత్తారు. మద్యపాన నిషేధం చేస్తానన్నాడు, కానీ రూ.60 క్వార్టర్ ను రూ.200కి అమ్ముతున్నాడు%ొ% 30 వేల మంది ఆడపిల్లలు అదృశ్యమైపోతే వారి ఇంట్లో వాళ్ల ఏడుపులు నిజం చేయడానికి వచ్చాడా? సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు%ొ% కానీ రద్దు చేయలేదు%ొ% ఇంకేం కలలు నిజం చేస్తాడు? అంటూ పవన్ నిలదీశారు.

తనకు ఉత్తరాంధ్ర అంటే పంచ ప్రాణాలు అని వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాంతం, భాష, యాస గుండె కదిలించేస్తాయని అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో తిరిగిన వాడ్ని, ఏవోబీ (ఆంధ్రా ఒడిశా బోర్డర్)లో తిరిగిన వాడ్ని, కష్టాలు చూసినవాడ్ని, యువత కడుపు మంట తెలిసిన వాడ్ని, ఉపాధి అవకాశాల్లేక వలస వెళ్లిపోతున్న యువత ఆక్రోశాన్ని అర్థం చేసుకున్నవాడ్ని అని వివరించారు.%అందరిలాగా ఓటమిని అంగీకరించి పారిపోవడం నా వల్ల కాదు%ొ% అందుకే దశాబ్దకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నాను అని వెల్లడించారు. నాకు నిలబడడం ఒక్కటే తెలుసు అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

ఉత్తరాంధ్ర కళామతల్లి ద్వారా తాను ఆటా పాటా నేర్చుకున్నానని చెబుతూ పవన్ కళ్యాణ్ 'మళ్లీ నీకెందుకురా పెళ్లి' అనే గీతాన్ని ఆలపించారు.

అంతేగాకుండా, ఏం పిల్లడో ఎల్దమొస్తవా, బాయ్ బాయే బంగారు రమణమ్మ అనే గీతాలు ఉత్తరాంధ్రలో తిరిగినప్పుడు తనకు పరిచయం అయ్యాయని వివరించారు. ఉత్తరాంధ్ర యాసను తెలుగు సినిమాల్లో పెట్టాలా, వద్దా అని చాలామంది ఆలోచిస్తుంటారని, కానీ ఉత్తరాంధ్ర యాస తన గుండెల్లో మోగుతుంటుందని పవన్ కళ్యాణ్ అన్నారు.

తెలుగు వాడుక భాషోద్యమం చేపట్టిన గిడుగు రామ్మూర్తి సవర భాష అంతరించిపోకుండా ఆ భాషకు ఓ నిఘంటువును కనిపెట్టారని కొనియాడారు. శ్రీశ్రీ వంటి మహాపండితులు, ఉద్ధండులను అందించిన నేల ఈ ఉత్తరాంధ్ర అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర యాస అంటే తనకు ఎంతో ఇష్టమని.. తన చిత్రాల్లో పాటలు కూడా ఉన్నాయన్నారు.

జగన్ సిద్ధం సిద్ధం అంటున్నారు.. దేనికి సిద్ధమని పవన్ ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు లేవు , మద్యం రేట్లు పెంచారన్నారు. గిరిజన యువతికి ట్రైకార్ నిధులు లేవన్నారు. ప్రభుత్వ భవనాలకు రంగులు వేయడానికి రూ.1300 కోట్లు, తీసేయడానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు. రంగుల పిచ్చిలో దాదాపు 2 వేల కోట్లు దుబారా చేసిందని జనసేన అధినేత ఆయన విమర్శించారు. అందులో రూ.220 కోట్లు వెచ్చిస్తే తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ పూర్తయ్యేదన్నారు.పాలకొండ డివిజన్‌లో ఏనుగుల బెడద అధికంగా ఉందని.. ఆస్తి , ప్రాణ నష్టం వాటిల్లుతుందన్నారు. అధికారంలోకి వచ్చాక గజరాజులతో జరిగిన నష్టానికి పరిహారం అందిస్తామని పవన్ హామీ ఇచ్చారు. డిజిటల్ హెల్త్ కార్డ్స్ అందిస్తామన్నారు.పదవీ విరమణ తరువాత ఉద్యోగులు భయపడకూడదని.. సీపీఎస్ లేదా తత్సమాన పరిష్కారం అందిస్తామన్నారు. ఉద్యోగులను అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తామన్నారు.ఉద్దానం కిడ్నీ సమస్యలకు సంపుర్ణ పరిష్కారం వచ్చేంత వరకూ కృషి చేస్తామన్నారు. జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చారు సరిపోదా అంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని తీసుకురావాలని ప్రజలను కోరారు. పాలకొండను బంగారుకొండ చేసుకుంటామన్నారు. దశాబ్దం తరువాత అభ్యర్థిస్తున్నా , అర్థిస్తున్నా , కూటమి అభ్యర్దులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు

## నేడు..ఛలో రాజారాంపల్లి సీఎం రేవంత్ రెడ్డి సభ......

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల నియోజకవర్గం /నస్పూర్



పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కి మద్దతుగా శుక్రవారం 03-05-2024 రోజున మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా, ఎండపల్లి మండలం, రాజారాంపల్లి లో మధ్యాహ్నం 2-00 గంటలకు జరగబోయే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా నస్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి సుధాకర్ పిలుపునిచ్చారు. నస్పూర్ పట్టణం నుండి 100 కార్లల్లో బయలుదేరే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధ్యాహ్నం 1:00 గంటలకు గూడెం చెక్ పోస్ట్ వద్దకు చేరుకోగలరు. కావున ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయగలరని. ఆయన అన్నారు.

## మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాచలం పట్టణం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల బాలురు-1 లో 2024 - 25 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో హెచ్ ఇ సి మరియు సీఈసీ గ్రూపులు ఉన్నాయని, ప్రతీ గ్రూప్ యందు 40 సీట్ల చొప్పున మొత్తం 80 సీట్లు గలవని ఇందులో 51 సీట్లు మైనారిటీ విద్యార్థులకు, 5 సీట్లు క్రిస్టియన్లకు, జైనులు , బౌద్దులు, పార్సీలు, మరియు సిక్కులకు చెరి ఒక సీటు, ఎస్సీ- 05 , ఎస్టి - 03 , బిసి - 10 మరియు ఓసి - 02 సీట్లు కలవని తెలిపారు. కావున ఈ సంవత్సరము పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అడ్మిషన్ పొందకోరువారు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ పత్రము , జనన ధ్రువీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల జాబితా మొదలగు పత్రములతో కళాశాలను అన్ని పని దినములలో సంప్రదించి ఈ నెల 03 నుండి 11 వ తారీకులోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 96 శాతం రెండవ సంవత్సరం లో 95 శాతం ఉత్తీర్ణతను సాధించామని, మంచి నైపుణ్యం గల అధ్యాపకుల సమక్షంలో విద్యార్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతతో పాటు వివిధ పోటీ పరీక్షలకు కూడా శిక్షణనిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 9490365635 , 8919588201 , 8897755453 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## తిమ్మాపూర్ కరాటే విద్యార్థుల ప్రతిభ



### కరాటేలో "సై అంటే సై" అంటున్న తిమ్మాపూర్ విద్యార్థులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

తెలంగాణ స్టేట్ లెవెల్ కరాటే అండ్ కుంగ్ ఫు ఆల్ స్టేట్ చాంపియన్ షిప్ 1/5/2024 బుధవారం రోజు రాజానగరం వనపర్తి లక్ష్మీ కృష్ణ గార్డెన్ వనపర్తిలో కరాటే మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ దగ్గర శిక్షణ నేర్చుకుంటున్న జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ షోటో కాన్ కరాటే విద్యార్థులుతిమ్మాపూర్ విద్యార్థులు కరాటే స్పైరింగ్ లో పాల్గొన్నారు. స్పైరింగ్ విభాగంలోప్రదీప్ రేశ్వంత్ గోల్డ్ మెడల్ రిత్విక్ గౌతం సల్వార్ మెడల్ గెలుచుకున్నారు. గెలిచిన విద్యార్థులను మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేసి కరాటే మాస్టర్ నీ, తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించినారు.

## జోరుగా ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్

ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి

డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్





**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కరపత్రాలతో ముమ్మరంగా కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నిర్వహించాలి అంటే ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి స్వామి,

మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,స్థానిక ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,కడుమూరి రాంరెడ్డి, తమ్మలి రామచంద్రయ్య,మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్,రాములు,జాఫర్ రామయ్య, వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్,కొడుదుటి భాను,యువ నాయకులు కృష్ణా, నరహరి, కేశవులు,మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయం అంటున్న......



- మంచిర్యాల్ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం / లక్షెట్టిపేట

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం లక్షెట్టిపేట మండలం లోని ఎల్లారం, కొత్తూరు, వెంకట్రావు పేట, కొత్త కొమ్ముగూడెం, పాత కొమ్ముగూడెం, దౌడేపల్లి మరియు చందారం పలు గ్రామాలలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎండను కూడా లెక్కచేయకుండా విస్తృతంగా ప్రచారం చేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు దేశంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. రాష్ట్రం అభివృద్ధి తో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మే 13వ తేదీ సోమవారము జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంశీ చందర్ రెడ్డి గెలుపే లక్ష్యం

మండుటెండలు సైతం లెక్కచేయకుండా ప్రచార పర్వం

గుంజలపహాడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సతీమని అశ్లేష రెడ్డి, వీర్లపల్లి శంకర్ సతీమని అనురాధ

కాంగ్రెస్ గెలుపు కోసం చౌదరిగూడ మండలాలలో విస్తృతంగా ప్రచారం కొనసాగుతున్న కొత్తూర్ మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి

ఊరూరా ప్రజల నీరాజనం... గడపగడపకు పథకాల ప్రచారం





**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కొందుర్గ్ మండలం, చౌదరిగగూడ మండలం ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కొత్తూర్ మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి మండుట ఎండలో సైతం లేక్కచేయకుండా చౌద్దరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు,ఎంపీటీసీ సత్యనారాయణ ఆధ్వర్యంలో చౌద్దరిగూడ మండలంలోని గుంజలపహాడ్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంజలపహాడ్ గ్రామంలోని , గడప గడపకు తిరిగి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని గెలిపించుకొనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆయనకు ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజుఎంపీపీ తనయుడు ఆంజనేయులు,ఎంపీటీసీ సత్యనారాయణ, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ ఛైర్మెన్ దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం, గుంజల పహాడ్ ఎంపీటీసీలు సత్యనారాయణ రెడ్డి, కిసాన్ సేల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట నర్సింహా రెడ్డి,రజిత మరియు మహిలలు గుంజలపహాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య

కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆదేశాలను అనుసరించి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య ఆధ్వర్యంలో ఎంపి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసినారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చెప్పే దొంగ మాటలు నమ్మి మోసపోకూడదని అన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంబడే సార్వత్రిక ఎన్నికలలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. కాబట్టి మే 13న జరగబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అధిక మెజారితో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పీరంపల్లి గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బక్కని శ్రీను, నంచర్ల మొగులయ్య, మోత్కూర్ రామయ్య,చంద్రయ్య, మల్కయ్య,సాయిలు,అనంతయ్య, బక్కని వెంకటయ్య,శ్యామ్,జంబు నరసింహులు,బొల్ల అంజలయ్య బైరం రామయ్య,చింతకాయల, మల్లేష్,చింతకాయల నరసింహులు,మాజీ వార్డు మెంబరు నాగరాజు,మోత్కూర్ వెంకటేష్,రవి, అంజిలయ్య,వెంకటయ్య,బాలు,గణేష్,శీను,ప్రకాష్,చింటూ,వెంకటయ్య,నందు,గోపాల్,మోహన్,కృష్ణ,మహిళలు బక్కని ఎల్లమ్మ,సంధి కొడుకు సుక్కమ్మ,జంబు శాంతమ్మ, లక్ష్మి,పాల్గొన్నారు...

## పోమాల్ పల్లిలో జోరందుకున్న బీజేపీ ప్రచారం

మోదీ గ్యారెంటీ అంటే కచ్చితంగా పని పూర్తి అయ్యే గ్యారంటీ

బీజేపీ కేశంపేట్ మండల ఉపాధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జి కంచుకోట నర్సింలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



పోమాల్ పల్లి 124 వ పోలింగ్ బూత్ అధ్యక్షులు బండ నరేందర్ ఆధ్వర్యంలో

గడప పడపకు,ప్రజల వద్దకే వెళ్లి నరేంద్రమోదీకి సంక్షేమ పథకాలు,10 సంవత్సరాలలో నరేంద్రమోదీ పాలన గురించి ప్రజలకు తెలియజేస్తూ, ఇవాళ దేశంలో ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, ఇవాళ గ్రామాలకు వస్తున్న 14 వ ఆర్థిక సంగం ,15 వ ఆర్థిక సంగం నిధులు కేంద్ర ప్రభుత్వానివే, ఊర్లలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విధి దీపాలు, వైకుంఠ దామం, పల్లె ప్రకృతి వనం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, డంపింగ్ యార్డ్, ప్రధానమంత్రి అన్న కల్యాణ్ యోజన కింద ఉచిత రేషన్,పీఎం కిషన్ కింద 6000 పంట పెట్టుబడి సాయం, రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీలు, ఇంకా ఎన్నో ప్రజలకు పథకాలు అందిస్తున్నారు. మన మోడీ కాబట్టి మన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.

## బల్ల గుద్ది చెబుతున్నా..

# బీజేపీకి వేసే ప్రతి ఓటూ రిజర్వేషన్ల రద్దుకే

- రాజ్యాంగం మార్చాలా? వద్దా? అన్నదే ఇప్పుడు చర్చ
-మార్చాలంటే ఎన్డీయే.. వద్దనుకుంటే 'ఇండియా'..
- ఎటువైపుంటారో ఎస్సీ, ఎస్టీ, బీసీలే తేల్చుకోవాలి
- రిజర్వేషన్ల రద్దు
-దాన్ని అమలు చేసే రాజకీయ కార్యాచరణ పేరే బీజేపీ
- సిఎం దాడి అంటే.. తెలంగాణపై చేసినట్టే
-టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా బ్యూరో :– "ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి అంశాలు సందర్భోచితం కాదు. రాజ్యాంగాన్ని మార్చాలా? మార్చకూడదా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశం. రాజ్యాంగాన్ని మార్చొద్దంటే ఇండియా కూటమి.. మార్చాలంటే ఎన్డీయే కూటమి... ఎటువైపు ఉండాలో దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలే నిర్ణయించుకోవాలి" అని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి వ్యాఖ్యానించారు. తాను బల్ల గుద్ది చెబుతున్నానని, బీజేపీకి వేసే ప్రతి ఓటూ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేసేందుకే ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి పోలీసులతో బెదిరించడం సాధ్యం కాదన్న విషయాన్ని మోదీ, అమిత్‌షా గుర్తుంచుకోవాలని సూచించారు. సిఎంపై దాడి చేయడమంటే.. తెలంగాణపైన, తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపైన దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. గురువారం టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి మీడియాతో మాట్లాడారు. ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా, ఒక రాష్ట్రానికి సీఎంగా ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతం, రాజకీయ విధానంపైన సిఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా మాట్లాడితే తెలంగాణ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తోందని ఆమె విమర్శించారు.

ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతం రిజర్వేషన్లను రద్దు చేయడమేనని, దాన్ని అమలు చేయడానికి ఎన్నుకున్న రాజకీయ కార్యాచరణ పేరే బీజేపీ అని చెప్పారు. అవకాశం వస్తే రాజ్యాంగాన్ని మార్చి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ఎత్తేయాలన్నదే బీజేపీ అజెండా అని, ఆ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్లు, బహిరంగ సభల్లోనూ మాట్లాడానని చెప్పుకొచ్చారు. ఇది దేశ వ్యాప్తంగా చర్చకు రావడంతో బీజేపీ సిఎంను టార్గెట్ చేసిందని దుయ్యబట్టారు. అందులో భాగంగానే సిఎం పైన కేంద్ర హోంశాఖ స్వయంగా ఢిల్లీలో అక్రమ కేసు పెట్టిందన్నారు. సిఎం తోపాటు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో పని చేసేవారికి నోటీసులు ఇచ్చి మొన్న ఢిల్లీకి వచ్చి హాజరు కావాలని హుకుం జారీ చేసిందన్నారు.

### వాజ్‌పేయి హయాంలోనే ప్రయత్నం

రాజ్యాంగం మార్చేందుకు వాజ్‌పేయి హయాంలోనే ప్రయత్నం జరిగిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ఆరోపించారు. స్వాతంత్రం వచ్చి 50 ఏళ్ల అయిన సందర్భంగా రాజ్యాంగాన్ని సమీక్షించే పేరిట పది మంది సభ్యులతో జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్‌ను నియమిస్తూ 2000 ఫిబ్రవరి 22న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని మార్చడమే బీజేపీ అజెండా అనడానికి ఈ గెజిట్ నోటిఫికేషనే ఆధారమని పేర్కొన్నారు. ఆ కమిషన్ 2002లో నివేదిక ఇచ్చిందని తెలిపారు. కానీ, 2004లో ప్రజలు ఎన్డీయేను తిరస్కరించి సోనియా నేతృత్వంలోని యూపీఏను అధికారంలోకి తీసుకురావడంతో రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం తప్పిందన్నారు. ఆర్ఎస్ఎస్ రెండో సత్సంగ్ చాలక్ మాదవ్ సదాశివరావ్ గోల్వాల్కర్ 1960లో రచించిన రెండు పుస్తకాల్లో దురదృష్టవశాత్తూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారని రాశారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంత కర్త ఎమ్జీ వైద్య.. 2015లో ఇండియా టుడేకి ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ దేశంలో ఏ కులమూ వెనుకబడి లేదని, కుల ఆధారిత రిజర్వేషన్ అవసరం లేదని, ఎస్సీ, ఎస్టీలకు ఇంకో పదేళ్లు రిజర్వేషన్ ఉంచి రద్దు చేయాలని స్పష్టం చేశారన్నారు.

ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న మండల్ కమిషన్ సిఫారసును నాటి వీపీ సింగ్ ప్రభుత్వం అమలు చేసినప్పుడు.. దానికి వ్యతిరేకంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు



ఉద్యమం చేశాయని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే తాము వచ్చామంటూ 2017లో కేంద్ర మంత్రి అనంతకుమార్ హెగ్డే వ్యాఖ్యానించారని, రిజర్వేషన్లు అభివృద్ధిని తెస్తాయా? అంటూ లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా మాట్లాడారని వెల్లడించారు. వీళ్లంతా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన ముఖ్య నేతలేనని చెప్పారు. రిజర్వేషన్లు వద్దన్న సదరు నేతలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీ,

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ప్రశ్నించారు.

కేంద్రంలో అధికారంలోకి వచ్చాక జనగణన చేపట్టి దామాషా పద్ధతిలో రిజర్వేషన్ అమలు చేయాలన్న విధానాన్ని కాంగ్రెస్ తీసుకుందని తెలిపారు. దీంతో అప్రమత్తమైన బీజేపీ.. ఈ ఎన్నికల్లో 400 సీట్ల లక్ష్యం నినాదాన్ని ఎత్తుకుందన్నారు. రాజ్యాంగంలోని మూల సూత్రాలను తొలగించాలంటే లోక్‌సభలో మూడొంతుల మెజారిటీతోపాటు సగం రాష్ట్రాల శాసనసభల ఆమోదమూ అవసరమన్నారు. అందులోభాగంగానే ఇప్పటికే 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టి సొంత ప్రభుత్వాలను బీజేపీ ఏర్పాటు చేసుకుందన్నారు.

### ఆ అంశాలు లేవనెత్తాననే సిఎం పై కేసు!

రిజర్వేషన్ల రద్దుకు సంబంధించిన అంశాలను ప్రస్తావించినందుకే కేంద్రంలోని బీజేపీ సిఎం పై కేసు పెట్టించిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ఆరోపించారు. "సీఎంలు ఎవరైనా ఫేక్ వీడియోలు తయారు చేస్తారా? బీజేపీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ పత్రికా సమావేశాలతోపాటు బహిరంగంగానే చెప్పిన. ఇంకా ఫేక్ వీడియోలు ఎందుకు?" అని ప్రశ్నించారు. మోదీ, షా ముందు చిన్నవాడే అయ్యుండవచ్చని, అయితే వారు తనను పోలీసులతో బెదిరించాలనుకుంటే సాధ్యం కాదని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు. భయపెట్టి రాజకీయం చేయాలనుకుంటే తెలంగాణలో పరిణామాలు ఎలా ఉంటాయో?.. మీతో చీకట్లో మాట్లాడే వ్యక్తిని(కేసీఆర్‌ను) అడిగి తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మతపరమైన రిజర్వేషన్ లేదని, బీసీ–ఈ కింద ఇచ్చింది కూడా ముస్లింల్లోని వెనుకబడిన వర్గాలకేనని గుర్తు చేశారు. 'బీసీ–ఈ'ని ప్రవేశపెట్టక ముందు నుంచీ వారు రిజర్వేషన్లు పొందుతున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ఎమోషన్లతో ఆడుకోవాలని మోదీ, అమిత్‌షా చూస్తున్నారని దుయ్యబట్టారు.

పదేళ్లలో ఇచ్చింది గాడిదగుడ్డు

పదేళ్ల మోదీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద గాడిద గుడ్డు అని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ఎద్దేవా చేశారు. పాలమూరు–రంగారెడ్డికి జాతీయ హోదా, కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కృష్ణా, గోదావరి జలాల్లో వాటాల పంపకం, మేడారం జాతరకు జాతీయ హోదాను తెలంగాణ అడిగితే.. మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డని, పదేళ్ల పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద గాడిద గుడ్డని 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

మోదీ.. కన్వర్టెడ్ బీసీ

ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఆమె ఆరోపించారు. గుజరాత్‌కు మోదీ సీఎం కాకముందు ఆయన సామాజిక వర్గం ఫార్వర్డ్ క్యాస్టేనని తెలిపారు. మోదీ సీఎం అయ్యాకే ఆయన సామాజిక వర్గాన్ని బీసీ జాబితాలో కలిపారని వెల్లడించారు. మోదీకి బీసీల పట్ల ప్రేమ లేదని, అవసరమైనప్పుడే బీసీ కార్డును ప్రయోగిస్తారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో దాదాపు 30లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసి ఉంటే దేశంలోని 15 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష



### తెలంగాణ ప్రయోజనాల కోసం తెగించి కొట్లాడేది కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ మాత్రమే
### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజు యాదవ్

షాద్ నగర్ మున్సిపాలిటీలోని 3,4,21 వార్డులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష అని తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తెగించి కొట్లాడేది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమేనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ లోని 3,4,21 వార్డులలో మాజీ కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ లాంటి నాయకత్వం ఎంతో అవసరమని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మీకోసం మేమున్నాం టీం
## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలం సత్యనారాయణపురం వాసి కొడారి రజిత 28 ఒంటరి మహిళ తండ్రి కొడారి రమణ – రాములు కు తలపై గడ్డ వచ్చి, వరంగల్ ఆసుపత్రిలో సర్జరీ చేయడం, తర్వాత ఇన్ఫెక్షన్ కారణంగా మొఖం వాపు వచ్చి ఎడమ చేయి పడిపోవడంతో సమస్య తిరగ పెట్టడం జరిగింది, తదుపరి చికిత్సకు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేసారు.భర్త చనిపోయి, ఇద్దరు చిన్న పిల్లలతో పాల డబ్బా కు కూడా డబ్బులు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీరి ఆరోగ్యం కుదుటపరిచి, కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని మీకోసం మేమున్నాం టీం తరపున... ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా పలువురి దాతల నుండి సేకరించిన 20,000/– ఆర్థిక సహాయాన్ని ఈరోజు ఉదయం 11 గంటలకు మేమున్నాం కార్యాలయంలో సభ్యులు గొట్టిపాటి శ్రీనివాసరావు మరియు దొడ్డి తాతారావు ల చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది.పేదల కష్టాలను పాలు పంచుకోవడానికి అందరూ కలిసి రావడం ఎంతో ఆనందంగా ఉందని, రజిత ఆరోగ్యం త్వరగా కుదుటపడి కుటుంబం చల్లగా ఉండాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ రాయుడు, దొడ్డి సూరిబాబు, కొమరవరపు రవి, బొంతు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక మే 2 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ ఫలితాలలో 10 జి పీ ఏ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వారికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ తిమ్మాపురం చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి పాల్గొని అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెనకబడ్డ ప్రాంతంలో మధ్యతరగతి నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి సాధారణ మైనటువంటి స్కూల్లో కళాశాలలో చదివి రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరచడం గర్వకారణం అని కొనియాడారు.ముందు ముందు అనేక ఉన్నత చదువులు చదివి సమాజానికి,సంఘానికి, సమాజ శ్రేయస్సుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి సంఘానికి, సమాజానికి ప్రతిభావంతులుగా పేరుగాంచాలని కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు సన్మానం పొందిన వారిలో టి. హఫసా తబస్సుమ్ 982/1000 ( బైపిసి), వి. శ్రీ వసుద 962/1000(ఎంపీసీ), కె. తనుశ్రీ 843/1000(ఎం ఈ సీ)భవిత కాలేజ్,పి.పూజిత 975/1000(సి ఎస్సీ) ఏ. మేఘన 944/1000(ఎంపీసీ), టి. శ్రావణి 941/1000(హెచ్ ఈ సి), జి.శివాని 927/1000(ఓ ఏ) ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,10 జి పీ ఏ సన్మాన గ్రహీతలు ఏ. రిషిత(టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జే జి) కొండమల్లేపల్లి, జి. మనస్విని, వేణు గుండబోయిన( ఎస్ పి ఆర్)దేవరకొండ, అయేషా సిద్ధిఖ,అయేషా అంజూమ్, పి.అక్షయ ( కృష్ణవేణి టాలెంట్ స్కూల్)దేవరకొండ,ఎన్. నక్షత్ర రాథోడ్ ( బ్రిలియంట్ )దేవరకొండ,కె.కావేరి, ఎన్. సోనియా, యం. సౌందర్య, ఎస్. స్పందన (టి టీ డబ్లు యు అర్ జే సి జి) సి ఓ ఈ దేవరకొండ, ఎన్. జీవన్ ( జడ్పీహెచ్ఎస్ స్కూల్ బాయ్స్ )దేవరకొండ, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య, ఎన్ వి టి, కూరెళ్ళ కృష్ణమాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య, అంకం చంద్రమౌళి, యేకుల సురేష్, బుచ్చయ్య, ఇరగదిండ్ల కృష్ణ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్



సీ.రాజ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల మరియు పాఠశాల సిబ్బంది, పేరెంట్స్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కాలనీ ఆటో యూనియన్
## గౌరవ అధ్యక్షులు పనస సత్తయ్య మరణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం / నస్పూర్

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణా కాలనీకి చెందిన ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గురువారం పనస సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో మరణించాడు. ఆయన మరణం అందరి మనసును కలిసి వేసింది. తన మరణం చాలా బాధాకరం. కృష్ణ కాలనీ ఆటో యూనియన్ కు తీరని లోటు అని సత్తన్న ఆత్మకు శాంతి చేకూరాలని బంధు మిత్రుడు ఆ భగవంతుని మనస్ఫూర్తిగా



కోరుకుంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కృష్ణ కాలనీ ఆటో యూనియన్ సభ్యులు భగవంతుని కోరుకుంటున్నారు. సత్తయ్య చిన్ననాటి మిత్రులు ఆయనతో పంచుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ శోకసముద్రంలో మునిగారు. ఈ సంఘటన గురించి కృష్ణ కాలనీలో పలువురికి విషాద సాయలు కమ్ముకున్నాయి.

# ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

## కనీస సౌకర్యాలని నెలకొల్పాలి

ప్రజా గొంతుక మే 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు,అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలోని గుట్టగూడెం,మామిల్లగూడెం గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సమస్యలపై సర్వే చేసి జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది.అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు,అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ ఐ కే యం యస్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ.మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ%శీ% నిర్వీర్యం చేస్తుందని బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం ప్రభుత్వం పూనుకుంటుందని వారన్నారు.అందులో భాగంగానే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీసింగ్ తీసుకువచ్చి మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టి కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తుందని వారన్నారు ఏజెన్సీలో ఇంటర్నెట్ సమస్యలు,సెల్ ఫోన్ సమస్య తోటి హాజరు నమోదు కాకపోవడంతో గంటలు తరబడి వేచి చూసి ఆబ్ సెంట్ పడే పరిస్థితి కూడా వస్తుందని వారు అన్నరు.గతంలో మెట్ లు ఉంటే వారిని తగ్గిస్తూ ఇప్పుడు సెల్ పేరుతో నడిపిస్తున్నారని వారన్నారు.పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక పెరిగిన ఉష్ణోగ్రతతో అనేకమంది ఎండ దెబ్బకు గురవుతున్నారని వారికి ప్రథమ చికిత్స కూడా అందించే పరిస్థితుల్లో ఈ పాలకులు ప్రభుత్వాలు లేవని అన్నారు.పనిచేసే ప్రదేశంలో ఏఎన్ఎం,మంచినీరు,రవాణా సౌకర్యాలు కల్పించే పరిస్థితి కూడా లేదని అవి కూడా కార్మికుల నుండి వసూలు చేస్తున్నారని వారు




ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ఎలాంటి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 750 రూపాయలు ఇవ్వాలని అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని అప్లై చేసుకున్న రైతులకి వ్యవసాయ భూములలో పని కల్పించాలని,తట్టలు పారలు పలుకులు టెంటు,మజ్జిగ,మంచినీరు,వైద్యం ప్రభుత్వమే కల్పించాలని వడదెబ్బతో దెబ్బతిన్న కార్మికులకు ప్రభుత్వ వైద్య సౌకర్యం కల్పించాలని,మరణించిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఆర్థికాన్ని ఇవ్వాలని వారానికి ఒకసారి మస్టర్ స్లిప్పు చూంచాలని రెండు పూటలా ఫోటోలు తీసే నిబంధనలను రద్దు చేయాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ పి ఆర్ సి సౌకర్యాన్ని అమలు చేయాలని ఏపీఓ వాళ్ళని పర్మినెంట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తరపున ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సవాల ఆదినారాయణ నాగరాజు వంకా సురేష్ దుబ్బా వెంకటేష్,అక్కమ్మ లక్ష్మీ సరస్వతి రాఘవమ్మ భీముడు సోమ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ



**భువనగిరి మే 2 ప్రజా గొంతుక ప్రతినిధి:**

భువనగిరి జిల్లా లోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ తో సహా అందే మల్లేష్ వార్డ్ మెంబర్ మద్దెలస్వామి పసుల మధు నోముల వెంకటేష్ ఎలగల క్రాంతికుమార్ రాంపల్లి మహేష్ మొరల సంజీవ బబ్బూరి ఉమేష్ మెరుగు ప్రశాంత్ కొండమడుగు జహంగీర్ అందే మణికంఠ పుల్లేల సాయి నోముల రవి బొమ్మాట శ్రీనివాస్ తో సహా వీరంతా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గురువారం బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు**
**భువనగిరి మే 2 ప్రజా గొంతుక ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా

బుధవారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని చీమల కొండూరు, ముస్తానపల్లి, వీరవెల్లి, చందుపట్ల, పెంచికల్పాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభ

నిర్వహించారు ఈ సందర్భంగా కొండమడుగు.నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు ముఖ్యంగా రాజ్యాంగాన్ని మార్చడానికి చాలా ప్రయత్నాలు చేస్తుందన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు చేరడం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ నాయకులు చేరి వారి ఆస్తులను కాపాడుకునేందుకు చూస్తున్నారని విమర్శించారు నాటి తెలంగాణ పోరాట కాలం నుండి నేటి వరకు ప్రజల పక్షాన ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసింది ఎర్రజెండైన అని తెలిపారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవాడికి భూమి కావాలని కూలి రేట్లు పెంచాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని పోరాటం చేసింది సిపిఎం పార్టీ అని తెలిపారు ఎన్నికల్లో సిపిఎం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ని ఆశీర్వదిస్తే భువనగిరి ప్రాంత



అభివృద్ధికి పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక అవుతారని అన్నారు మే 13న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఉద్దేశించి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ,మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డంవెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, కొండ అశోకు ,నాయకులు లవ్డియ రాజు, వడ్డెబోయిన వెంకటేష్ ,కూకుంట్ల కృష్ణ, సిల్వేరు ఎల్లయ్య ,కళ్లెం లక్ష్మీ నరసయ్య ,బోడ ఆంజనేయులు , సుబ్బురు పోచయ్య రావుల పోషకాలు, రావుల కిష్టయ్యతదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కబ్జా దారుల నుండి అమ్మ వారి ఆలయం నేటితో విడుదల.



**పరిష్కారం చేసిన ప్రభుత్వ అధికారులకు పచ్చర్ల గ్రామస్తుల అభినందనలు.**

వడ్డేపల్లి (ప్రజ గొంతుక న్యూస్) 2: జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుంచి పచ్చర్ల లస్మమ్మ అమ్మవారి ఆలయ స్థలం ఆక్రమనకు గురై అనేక వివాదాలు చోటు చేసుకున్నవి. అయితే గత కొంత కాలంగా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గమనించి అక్రమాదారులని స్థలంలో నుంచి తొలగించి కంచె వేయడంతొ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఎందుకంటే ఎన్నో ఏళ్లుగా వివాద కారణంతొ అమ్మవారికీ మొక్కులు చెల్లించుకోలేక, పూజలకీ నోచుకోక బాధపడిన పచ్చర్ల గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారుల పరిస్కారంతొ స్థల వివధాన్ని రద్దు చేసి మళ్ళీ అమ్మవారి సేవలకు అవకాశం కల్పించిన ప్రభుత్వ అధికారులు. లోకాయుక్త కోర్టు , రెవెన్యూ, మరియు మండల పరిషత్, పంచాయితీ సెక్రెటరీ. రాజోలి పోలీస్ సిబ్బంది అందరికి అభినందనలు తెలుపుతూ గ్రామస్థులు, సొసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర బలగాల అధికారులు తో బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ...

**- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి)**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్), రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు రామగుండం కమిషనరేట్ పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్ల కు భయాందోళనలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వేయడం లో భరోసా కల్పించడం లో భాగంగా ఫ్లాగా మార్చ్, రూట్ మార్చ్, బందోబస్త్ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు ఎల్ డబ్ల్యూ ఈ పోలింగ్ స్టేషన్‌లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్ మరియు మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ మరియు అత్యవసర పరిస్థితి సమయం లో విధులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు., ఎస్ ఎస్ టి టీమ్స్ డ్యూటీ లు,ఎల్ డబ్ల్యూ ఈ ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వారికి వివరించారు మరియు కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. కేంద్ర బలగల ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని ఏసీపీలను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.

పార్లమెంట్ ఎన్నికల భద్రతలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కు ఐదు అందులో (02) సి ఆర్ పి ఎఫ్ ,(03) బిఎస్ఎఫ్ కంపెనీ బలగాలు రాగా అందులో మొత్తం అధికారులు, సిబ్బంది 443 రావడం జరిగింది.

ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, సిఆర్పిఎఫ్ అడిషనల్ కమాండెంట్ ఏ . కె పాండే,పరమానంద్ యాదవ్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు డేవిడ్ లాల్ తనసిమ్మ, భరత్ సింగ్, స్వరూప్ సమంత, డిప్యూటీ కమాండెంట్లు రతన్ లాల్,, నరేష్ కె అర్ షేరన్, ఏసీపీ లు పెద్దపల్లి జి. కృష్ణ,గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్






బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎంఐఎం మద్దతు



**- అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**
**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎంఐఎం పార్టీ మద్దతు తెలిపింది. గురువారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నాయకులతో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని కలిశారు. తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో ఎంఐఎం పార్టీ క్యాడర్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తుందన్నారు. చెన్నూరు మంచిర్యాల బెల్లంపల్లి రామగుండం పెద్దపల్లి నియోజకవర్గాల్లోని ఎంఐఎం పార్టీ క్యాడర్ ను కలుపుకొని పనిచేయాలని నిర్ణయం జరిగినట్లు చెప్పారు అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో సైతం ఈ అంశంపై ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఇమ్రాన్ అడ్వకేట్, ముఖీమ్, ఇమ్రాన్, కలీం, నసీర్, ఖాలీద్, జాకీర్, నాయబ్, షాకిర్, అఫ్ఫాన్, శబర్, అలీ, అఫ్జల్ తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం..

- గడ్డం వంశీ గెలుపు ఖరారు ఐపోయింది..
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జూలపల్లి మండలంలోని జూలపల్లి, పెద్దాపూర్, తేలికుంట , నాగులపల్లి, చీమలపేట గ్రామాలల్లో గురువారం రోజున ఉదయం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి మద్దతుగా వారి గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను మరియు గ్రామాల ప్రజలను కలుస్తూ మే 13 వ తేదిన కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేయాలని కోరిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..గతంలో అధికారంలో ఉన్నప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని అదేకాకుండా ఇప్పుడు ఎ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.

ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం..వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం..స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం..

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం..

ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ..ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం..రోజువారి కూలీ 400కు పెంచుతాం..మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని






ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 2**

మంథని మండలనికి చెందిన కాకతీయ స్కూల్ విద్యార్థులు మొన్న వెలువడినటువంటి పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచగా 10/10 సాధించిన జె . సూర్య మణిదీప్ ఎం. అశ్విత. వి. హారిక. వి. శ్రీవిన్య గార్లకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు శాలువాతో సన్మానం చేసి అభినందించారు ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు వారి వెంట పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు

# చౌదర్ గూడ గ్రామంలో బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు

**నరేంద్ర మోడీకి ఆకర్షితులయి పార్టీలోకి వస్తున్నట్లు తెలిపిన నాయకులు**
**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ పార్టీ ఇంచార్జి అందే బాబయ్య**
**హాజరు అయిన పార్టీ పరిశీలకులు గద్వాల వెంకట్ రాములు,డీకే అరుణమ్మకు మద్దతుగా చౌదర్ గూడ నాయి బ్రాహ్మణ సంఘం**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని చౌదర్ గూడ గ్రామములో దాదాపు 50 మంది మరియు వారి కుటుంబ సభ్యులు బీజేపీ పార్టీలో చేరారు.

నాయి బ్రాహ్మణ సంఘముకు చెందిన దాదాపు 50 మంది బీజేపీ పార్టీ ఇంచార్జి అందే బాబయ్య సమక్షంలో చేరారు.

ప్రపంచములో అత్యుత్తమ ప్రధాని నరేంద్రమోదీ 3 సారి ప్రధాని కావడానికి మావంతు కృషిగా మేము పార్టీలో చేరుతున్నట్లు సంఘము నాయకులు తెలిపారు.

డీకే అరుణమ్మకు మా మద్దతు ఉంటుందని చేరిన వారు తెలిపారు.

నాయి బ్రాహ్మణ సంఘము లోని అందరు సభ్యులు మరియు వారి కుటుంబసభ్యులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నో సంవత్సరాల కలను సాకారం చేసిన మోడీ అంటే మాకు గౌరవం దేశభద్రత మాకు అవసరం కావున బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు.

కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డికె అరుణమ్మ ఒక మహిళ కావున మహిళ శక్తి నిరూపించాలని వారి గెలుపు మనకు గర్వకారణమని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ అందే బాబయ్య,శ్రీ బండెల వెంకట్ రాములు



మండల పార్టీ అధ్యక్షులు బోయ కుర్మయ్య,చేనేత విభాగము రాష్ట్ర అధ్యక్షులు మచ్చ సుధాకర్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి,ప్రముఖ న్యావాది మనోహర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొనెరి శ్రీనివాస్,పెద్దలు జిల్లేడు దిలీప్ రెడ్డి,మాజీ సర్పంచ్ గూడ వెంకట స్వామి,మాజీ ఉప సర్పంచ్ మగానోళ్ళ అనిల్,బూతు అధ్యక్షులు సత్తి మల్లేష్,రాము లక్షమాన్,మంగలి ఆంజనేయులు, లింగం,రమేష్,లక్ష్మినారాయణ, రాంచెందేర్,నరేష్,రాజు,శ్రీరామ్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా

**కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి పార్థు)**

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆఫ్ ఇండియా పనిచేస్తుందని వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గోపాల్ పెట్ మండల పరిధిలోని బుద్దారం గ్రామంలోని స్వయంభు హనుమాన్ దేవాలయంలో వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రశ్నించే వారే జర్నలిస్టులని, వారి సంక్షేమ ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆఫ్ ఇండియా పనిచేస్తుందని, జర్నలిస్టులకు ఉపకార వేతనాలు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పార్థు న్యూస్ చేర్మన్, గిరి, లక్ష్మణ్ కుమార్, ప్రసాద్, అనంత రాములు, రామకృష్ణ, అశోక్ కుమార్, భానుచందర్, కోరే రవి, ఇమ్రాన్, వెంకటేష్, దిశా నరసింహ్మ, బోక్కల శీను, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సైదులు



తదితరులు పాల్గొన్నారు

# రామగిరి ఖిల్లాను పెద్ద పర్యాటక కేంద్రంగా చేస్తాం

## -మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 2**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరిఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలసి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారు ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు ఏమైనా సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాంకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400



రూపాయలకు పెంచుతామని పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తెలిపారు

# నాగేపల్లి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు

## కనుమరుగు కాబోతున్న బిఆర్ఎస్ పార్టీ

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 2**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ఆటో యూనియన్ కు సంబంధించి ఈరోజు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారుజరిగింది గత 24 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలో ఉండి ఏమి సాధించలేకపోయామని ఎలాంటి సంక్షేమ పథకాలు మాకు చేరలేదని కలత చెందిన నాగ పెల్లి గ్రామానికి చెందిన ఆటోయూనియన్ నాయకులు నాగపల్లి గ్రామ వార్డు సభ్యులు సట్ల రాజ్ కుమార్ గౌడ్ పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఎర్రం శంకర్ ముదిరాజ్ ఎర్రం కుమార్ ముదిరాజ్ చింతం మహేందర్ నిమ్మల చంటి ఆటో యూనియన్ నాయకులు సతీష్ ఆటో యూనియన్ నాయకులు రవి నేరెళ్ల సారయ్య గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరి రానున్న ఎంపీ ఎలక్షన్లలో నాగ పల్లి గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి పనిచేసి మెజార్టీ తీసుకొస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గారు మాజీ జడ్పిటిసి సభ్యులు వెళ్లే రామ్మూర్తి గారు మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఎంపీటీసీ గారు ఎండి చాంద్ పాషా గారు మాజీ సర్పంచ్ ఎరుకల ఓదేలు బాబురావు గారు మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న గారు ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గారు ఎరుకల ప్రదీప్ గారు పుప్పాల సంపత్ గారు



తోట్ల ప్రసాద్ యాదవ్ గారు బీసీ సెల్ మండల నాయకులు బండారి సదానందం గారు మండల స్థాయి నాయకులు పాల్గొనడం జరిగింది

# కార్నర్ మీటింగ్ విజయవంతం.....

**ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి**

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ ఫుల్ సక్సెస్ చేసినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు పాల్గొన్న కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయడానికి కృషిచేసిన ప్రజాప్రతినిధులకు,గ్రామ శాఖ అధ్యక్షులకు , నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. కార్నర్ సభకు కదిలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్,కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని అన్నారు. బచ్చన్నపేట మండలంలో , అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి జరిగిందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి, గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుడలే కదిలి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి సంక్షేమ పథకాలకు మారుపేరు కాంగ్రెస్ అని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం చేస్తామని తెలియజేశారు.



# పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి...

**- పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించాలి**

**- పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు గురువారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి, సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.

పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.





# ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపే మా లక్ష్యం



## చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాంమండల అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో మండల అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు పార్టీ కార్యకర్తలతో కరపత్రాలతో ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డితోనె నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు. ముజాహిద్పూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీలోని ఫోటిగడ్డ తాండ,మంచి కుంట తాండ,దాశ నాయక్ తండలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రభూపాల్ రావు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవి నాయక్,సీనియర్ నాయకులు బోయిని కృష్ణయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం, సోషల్ మీడియా కన్వీనర్ భీం భాస్కర్, మాజీ వార్డు మెంబర్ గుండా బాలకృష్ణయ్య,గ్రామ అధ్యక్షులు షార్పుద్దీన్,బొజ్జ నాయక్, లక్ష్మణ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



**ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 2**

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఐటీ. పరిశ్రమల. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని లో మంథని మండల సింగల్ విండో డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, గడ్డం పోశం. మరియు ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్. మరియు మాజీ ఎంపిటిసి సభ్యులు భీముని వెంకటస్వామి.తో 15 మంది బి ఆర్ ఎస్ పార్టీ నుండి మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌరవపాయ పదినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కే సిపిఎం పార్టీ మద్దతు



## కాంగ్రెస్ పార్టీకి సిపిఎం పార్టీ మద్దతు ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 2**

పెద్దపెల్లి నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కి గెలుపు కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై. యాకయ్య కోరారు మతతత్వ బిజెపి పార్టీని ఓడించడానికి ఇండియా కూటమిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతిస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కులం,మతం ప్రాంతం ,దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల మధ్యన అనైక్యతను సృష్టిస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం వలన భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని బిజెపి నాయకులు అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే ప్రకటన చేస్తున్నారని అన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించినటువంటి మేధావులను ఉద్యమకారుల, ప్రొఫెసర్ల పై ఉప చట్టాలు ఉపయోగించి జైల్లో పెడుతుందని బిజెపిపై మండిపడ్డారు. మతతత్వ బిజెపి పార్టీని ఓడించి గడ్డం వంశిని గెలిపించడానికి సిపిఎం పార్టీ శ్రేణులు కృషి చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీలు జిల్లా కార్య వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఏ. మహేశ్వరి జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల కుమారస్వామి, బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్, గొర్రె%శీ%కల సురేష్, ఇరుగురాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే విద్యుత్ దీపాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం//**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పేడు వీరాపురం పంచాయతీలో పగటి వేళలో విద్యుత్ దీపాలు వెలగడంతో దర్శనమిచ్చాయి.

ఇలా విద్యుత్ వెలగడంతో విద్యుత్ దుర్వినియోగం అవుతుందని స్థానికులు మండిపడ్డారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలా విద్యుత్ దుర్వినియోగం అవకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉప్పేడు వీరాపురం గ్రామస్తులు కోరుతున్నారు



## ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటరు ప్రతిజ్ఞ..



**- మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ స్వప్న**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామంలో గురువారం ఉపాది హామి కూలిలచే మహిళ సాదికారిత కేంద్రం ఆధ్వర్యంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించి ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ,బేటీ బచావో బేటీ పడవో కార్యక్రమంలో భాగంగా మహిళలు తమ హక్కులు, చట్టాలు, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల, వయో వృద్ధులు, వికలాంగుల సంరక్షణ గురించి వివరించారు.అనంతరం పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు, లింగ వివక్షత వంటి సందర్భాలలో అవసరమయ్యే మహిళా చట్టాలు పి.సి %డ% పి.ఎన్.డి.టి చట్టం, పిల్లల సంరక్షణ కొరకు పోక్సో చట్టం, పోష్ చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలకు లబ్ధి చేకూరే లేబర్ కార్డు ప్రధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర, రాష్ట్ర పథకాలు, ప్రమాద బీమల గురించి వివరించారు.అనంతరం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియపరుస్తూ, ఉపాధి హామీ కూలీలచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నితీష్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రదాన కమిషనర్ ను కలిసిన దబ్బటిశేఖర్



**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు చౌటుప్పల్ షాదీఖానా పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్య అతిదిగా విచ్చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార హక్కు రక్షణ చట్టం యదాద్రిభువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసిన దబ్బటిశేఖర్.

## జోరుగా బీజేపీ ప్రచారం .....



**మనోహరాబాద్ 02మే(ప్రజా గొంతుక)**

మెదక్ పార్లమెంట్ నియోజికవర్గం అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో గురువారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ కా సాత్-సబ్ కా వికాస్ అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ముందుకెల్లుతుందని అన్నారు.బీజేపీ ఎప్పుడు భారత రాజ్యాంగాన్ని అగౌరవ పరచలేదని,భారత రాజ్యాంగాన్ని మారుస్తారన్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.గత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ దోచుకుందని వివరించారు.ధరణి పేరుతో అవకతవకలకు పాల్పడ్డారని మండిపడ్డారు.ప్రజా శ్రేయస్సు కోసం భారతీయ జనతా పార్టీ అహర్నిశలు శ్రమిస్తుందని వారన్నారు.భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్,శ్రీనివాస్,శేఖర్ గౌడ్,కుమ్మరి కృష్ణ,కరాటే మల్లేష్,ఈరక్క గోపాల్,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప సామాగ్రి దొంగతనం .....

**ఇద్దరి పట్టివేత........ఆటో స్వాదీనం ...**



**మనోహరాబాద్ 02మే(ప్రజా గొంతుక)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఇనుప సామాగ్రిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను,ఆటోను పట్టుకున్నారు.ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తన సిబ్బందితో గురువారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా మనోహరాబాద్ వైపు వెళ్ళుతున్న ఆటోను ఆపి చూడగా అందులో సుమారు 200 కిలోల ఇనుప సామాగ్రి కనిపించింది.వాటిని తరలిస్తున్నరంగాయిపల్లి గ్రామానికి చెందిన కుంట రాజు తండ్రి నర్సయ్య,కుంట స్వామి తండ్రి లస్మయ్య,గరికపాటి శరత్ తండ్రి స్వామిదాస్ లను పోలీసులు విచారించారు. ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులోని మూతబడిన బివిస్ కంపనీ నుండి దొంగిలించినదిగా తెలియడంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఈ కేసులో ఇనుప సామగ్రితో పాటుగా నేరస్తులు దొంగతనం చేయుటకు ఉపయోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నారు.

# మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటడం లేదు

**అసమర్థ ప్రభుత్వంపై అప్పుడే ప్రజా వ్యతిరేకత**

**తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి చేసింది ఏమిటి**

**చంచల్ గూడ జైలు అనుభవం మాకు లేదు**

**మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**



అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నాయకుల మాటలు కోటలు దాటుతున్నాయి గాని చేతల్లో మాత్రం గడప కూడా దాటడం లేదని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ విమర్శించారు. గురువారం పటంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేసుకున్న కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను మోసగించేందుకు కుట్ర పన్నుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీల ప్రకారం డిసెంబర్ 9 న రుణమాఫీ చేస్తామని చెప్పినా ఇంతవరకు నెరవేరలేదన్నారు. విద్యార్థినిలకు ఇస్తామన్న స్కూటీ, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, 4000 రూపాయల పింఛన్, మహిళలకు 2500 రూపాయలు వంటివన్నీ ఎక్కడ మొదలవుతున్నాయని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమ నేత కెసిఆర్ ప్రజల మధ్యకు రావడంతో అశేష జనవాహిని భ్రమృతం పడుతున్నారని దీని జీర్ధించుకోలేని కాంగ్రెస్ నాయకులు కేసిఆర్ పై కుట్ర పూరితంగా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారన్నారు. బిజెపి కాంగ్రెస్ చోట బాయ్ బడా భాయ్ లాంటి వారిని... చోటాభాయ్ ఫిర్యాదు చేస్తే బడా భాయ్ మద్దతిచ్చారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అప్పుడే ప్రజా వ్యతిరేకత ప్రారంభమైందని పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభంజనం చూడబోతున్నామన్నారు. గత ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్న వంశీ చందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మరోసారి ఎంపీ టికెట్ కేటాయించి బిజెపికి అనుకూలంగా నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఓటుకునట్టు కేసు విషయంలో బిజెపికి లొంగి ఉన్నాడు అన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు మాట్లాడుతూ ఉంటే దొంగలు చెప్పినట్లు ఉంటుందన్నారు. చార్లెస్ శోభ రాజు చంద్రబాబు చెప్పినట్లు ఆడే రేవంత్ లా చంచల్గూడా జైలు అనుభవం మాకు లేదన్నారు. తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి చేసింది ఏమిటనీ ప్రశ్నించారు. తెలంగాణ విద్యార్థులపై రైఫిల్ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి, ప్రానాలకు తెగించి పోరాడిన కెసిఆర్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి చూసి పార్లమెంటు ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రాంబల్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ్ రెడ్డి, రాజ్యలక్ష్మి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నటరాజ్, అడ్డు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లా ను అగ్ర స్థానం లో ఉంచాలి

**-ప్రజలకు హిట్ వేవు పై క్షేత్రస్థాయిలో అవగాహనా కల్పిచాలి**

**మహబూబాబాద్, మే.2(ప్రజా గొంతుక )**



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు.గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుపుతూ మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని,ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా రానున్న రోజులలో 18 సంవత్సరాల లోపు వయసున్న వారికి 18 కిలోల బరువు తక్కువగా ఉంటే బీసీజీ వ్యాక్సిన్ వేయవలసిన ఆవశ్యకత ఉందని దానికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించాలని,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు న్యూట్రిషనల్ రిహాబిటేషన్ సెంటర్ కు కావలసిన ఏర్పాట్లను చేయాలని,ప్రతి నెలలో జరిగే మీటింగ్లకు ఆశాలు,ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరై తమకు సంబంధించిన కార్యక్రమాల అమలుపై విశ్లేషించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు.మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి,జిల్లా జనరల్ హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివరి వల్ల కలిగే ప్రయోజనాల పైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో లు డాక్టర్ అంబరీష,డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుధీర్ రెడ్డి,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక...

**- గుజరాత్ లోని వాదనగర్ లో జరిగే ప్రేరణ కార్యక్రమంలో**

ప్రజా గొంతుక పెద్దపల్లి :





కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుండి ఒక బాలిక, ఒక బాలురు ఎంపికయ్యారు. మే 13 నుంచి మే 17 వరకు గుజరాత్ రాష్ట్రంలోని వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎస్కార్ట్ టీచర్ తో కలిసి పాల్గొంటారు. ఏప్రిల్ 10న పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీలలో బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపేట విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, బాలికల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెల పాఠశాలకు చెందిన పరిశే అభిజ్ఞ ఎంపికయ్యారు. వీరితోపాటు తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెలకు చెందిన సుజాత బాటని లెక్చరర్ ఎస్కార్ట్ గా మే 9న గుజరాత్ కు బయలుదేరనున్నారు.

గుజరాత్ లో వీరికి వాదానగర్ మ్యూజియంలో బస, భోజనం, విషయాలపై సమగ్ర అవగాహన, దేశ చారిత్రాత్మక వారసత్వ సంపద అధ్యయనాలు, వివిధ అంశాలపై వారం రోజులపాటు శిక్షణ ఇస్తారు. వీరితోపాటు వివిధ రాష్ట్రాల నుండి ఇద్దరు చొప్పున విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ఆచార వ్యవహారాలపై ఒకరి కొకరు వివరిస్తారు. ఇలాంటి జాతీయస్థాయి ప్రేరణ కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారి. మన జిల్లా నుంచి జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాధికారి డి.మాధవి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి. ఎం.షేక్ హర్షం వ్యక్తం చేసి సంబంధిత విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు.

**మంచి అవకాశం సద్వినియోగం చేసుకుంటాను...... పరిశే అభిజ్ఞ**

జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎంపికైన ఓదెల మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞ జాతీయ స్థాయి కార్యక్రమాలలో మొదటి సారిగా పాల్గొంటున్నానని, ఎనిమిదో తరగతి పూర్తి చేశాను అని, శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని, అనేక అంశాలు నేర్చుకోవడానికి దోహదపడుతుందని, పాఠశాల ప్రిన్సిపల్, గైడ్ టీచర్ కి ధన్యవాదాలు తెలిపారు.

**చాలా ఆనందంగా ఉంది .....మొహమ్మద్ అలీ రిషన్**

అప్పన్నపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్ 9వ తరగతి పూర్తయిందని, జాతీయ స్థాయిలో జరిగే ప్రేరణ శిక్షణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, ఈ నెల 13 వ తేదీ నుండి జరిగే శిక్షణా కార్యక్రమంలో దేశం లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే విద్యార్థులను కలుసుకోవడం, వారితో మమేకమై వారి సాంస్కృతిక ఆచారాలూ తెలుసుకోవడం, మన జిల్లా,రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని వివరించడం చాలా ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు.

# అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి**

తొర్రూర్ మే 02(ప్రజా గొంతుక న్యూస్ )

బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

తొర్రూరు పట్టణంలో స్థానిక అన్నారం %శ% రోడ్డు వద్ద, మరియు శివాజీ నగర్ లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈకార్నర్ మీటింగ్స్ లో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ధేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ అగ్ర ధేశాల సరసన నిలిచింది అని తెలిపారు.ధేశంలో ఎక్కడ చూసినా మోడీ -బీజేపీ హవా కొనసాగుతోంది అని ఈసారి తెలంగాణ లో ఖచ్చితంగా పదికి పైగా సీట్లు గెలువబోతుంది అని,వరంగల్ పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ రెండు లక్షల మెజారిటీ తో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాజ్యాంగం, రిజర్వేషన్ లపై అబద్ధాలు విష ప్రచారం చేస్తూ రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ,తప్పుడు వాగ్దానాలతో,



మోసపూరిత హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి మళ్ళీ,తప్పుడు ప్రచారం మొదలు పెట్టి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణా సమాజం మోసపోదని,విచక్షణ,చైతన్య వంతులైన తెలంగాణ ప్రజలు రేవంత్ కు కర్రు కాల్చి వాత పెట్టి చిత్తు చిత్తుగా ఓడించి సరియైన గుణపాఠం చెబుతారని తెలిపారు.

ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా నాయకులు సాయిని ఝాన్సీ,బొచ్చు సురేష్,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, మోడపల్లి సోమన్న,మంగళపల్లి యాకయ్య,పైండ్ల రాజేష్, చలువాది సత్యనారాయణ,వినయ్ శర్మ,రాజ కుమార్హరీష్,శ్రీనివాస్ చారి,గట్ల భరత్,కాగు నవీన్, గంధం రాజు,నూకల నవీన్, శివసాయి,సందీప్,శివ, రాంబాబు,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

**ధర్మం నిలవాలన్న.. దేశం గెలవాలన్న బిజెపినే రావాలి.. మోడీయే ప్రధాని కావాలి**

**ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖీ**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండవెల్కచర్ల గ్రామంలోని 128,129 బూతులలో గల ఉపాధి హామీ కూలీలతో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఉచితంగా బియ్యం,ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 300/- రూపాయలు, ఉచిత సిలిండర్ లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ ప్రజలకు చేరవేసినారని అన్నారు.మన భారతదేశంలో మన హిందూ ధర్మాన్ని మన సనాతన ధర్మాన్ని పట్ల అవహేళన చేసి చులకనగా మాట్లాడిన నాయకులను తరిమికొట్టే ఒకే ఒక ఆయుధం మన ఓటు. ఈఆయుధం దయచేసి మన ధర్మాన్ని మన మోడీని కాపాడుకొని మన ఓటు అనే ఆయుధం తోటి మన దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల అధ్యక్షులు జెమిని సురేష్,మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి



ఆంజనేయులు,సీనియర్ నాయకులు చంద్రలింగం,బోయిని భీమయ్య,సంధని బుచ్చన్న,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు,మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్,మండల కార్యదర్శి శ్రీశైలం,మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు మల్కా కృష్ణ, నాగమోల్ల అంజి,గోటిక శ్రీను, మదమోళ్ల అంజి, కోస్గి నరసింహులు,కాశముని వెంకట్ రాములు,నక్క బిచ్చప్ప,చీపిరి మల్లేష్, కటకే నవీన్ పాల్గొన్నారు.

## నలందడిగ్రీ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం




**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించి కళాశాలకు మంచిపేరు తీసుకరావలని నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తులశంకర్ అన్నారు.నేడు జయశ్రీ ఫంక్షన్ హాల్లో నలందడిగ్రీ కళాశాల మీట్ అండ్ గ్రీట్(ఫేర్వెల్) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదివి తల్లి దండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు.విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సీపల్ పోలు.విష్ణుకుమార్ కళాశాల డైరెక్టర్

వాలుగొండశ్రీనివాస్. చిలివేరుదుర్గయ్య,పానుగల్లమల్లేశ్,కట్టెలలింగస్వామి,అద్యాపకులుం

~ాములు,శినప్ప,లింగయ్య,నాగలక్ష్మీ,మహేశ్,కల్యాణి,మాధురీ,చంద్రశేఖర్,శివ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం శ్రీరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ మే 2 ప్రజా గొంతుక ప్రతినిధి**

భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని టేకుల సోమారం లో గలసాధన మానసిక వికలాంగుల సేవా సంస్థలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సయ్యద్ బాబా, మారగోని శ్రీనివాస్ గౌడ్, ఎక్కల దేవి శ్రీనివాస్, చిన్నపాక నరేందర్ ,పబ్బు శివ, బత్తిని వెంకట్ చిన్నగౌడ్, మైసొల్ల వినోద్,ఎండి ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఊకంటి గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరికలు

**-కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి**

**ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) మే 2 /**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం ) మంత్రి పొంగులేటి ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊకంటి గోపాల్ రావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వివిధ పార్టీల నుండి వివిధ హోదాల్లో ఉన్న వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి ఆహ్వానించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరుపున తన తరుపున స్వాగతం పలికారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగ ఉంటానన్నారు. బీజేపీ పార్టీకి బీ పార్టీ అయిన బిఆర్ఎస్ డ్రామా ఆడుతుందని, నామ నాగేశ్వరరావును గెలిపిస్తే కేంద్రంలో మంత్రి పదవి లభ్బిస్తుందన్న మొన్నటి కేసీఆర్ చెప్పిన మాటలు చూస్తే అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ వస్తే నీళ్లు ,కరెంట్ ఉండవు అన్న కేసీఆర్ కు అసలు బుద్ధి లేదని తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చింది డిసెంబరులో అని డిసెంబర్ లో వర్షాలు రావన్న విషయం కేసీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. అక్రమంగా సంపాదించినా డబ్బులని తమది జాతీయ పార్టీ అంటూ పక్క రాష్ట్రల్లో పంచిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు.

**రఘురాంరెడ్డి కి భారీ మెజారిటీ ఖాయం : కంచర్ల**

ఊకంటి గోపాల్ రావు ఆధ్వర్యంలో జరిగిన చేరికలు కాంగ్రెస్ లో జోష్ పెంచుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు అన్నారు. పొంగులేటి ఆత్మ ఊకంటి గోపాల్ రావు చేరిక ద్వారా కాంగ్రెస్ మరింత బలోపేతం అయిందని నమ్ముకున్న వారికి అండగా ఉండే పొంగులేటి ని ఎవరు వదులుకోలేరన్నారు.

**బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే : మంత్రి పొంగులేటి**

కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటితో ప్రత్యేక అనుబంధం ఉంది. ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా భాద్యత నిర్వహించా, గోపాల్ రావు మిత్రబృందంతో కలసి అనేక ఇబ్బందులు పడ్డా, గతంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నటుగానే ఉండే నాతో ఉన్న వాళ్లకు అనేక అవమానాలు ఎదురైన నాతోనే ఉన్నారు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు సహజం. పిల్లలు తప్పు చేస్తే తండ్రి మందలించడంలో తప్పు లేదు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా పోటీలో ఉండాలనుకున్న, పార్టీ పొత్తులో భాగంగా సిపిఐ కు సీటు




కేటాయిస్తే నా మాటకు విలువ ఇచ్చి కూనంనేనిని గెలిపించారు. ఇప్పుడు కూడ చెపుతున్న ఎంపీ అభ్యర్థి నేనే ఆనుకుని ఓటేసి రఘు రాంరెడ్డికి లక్ష మెజారిటీ వచ్చేలా చూడాలి... నేను ఇక్కడ ఎమ్మెల్యేగా రాకపోయినా మీకు అండగా ఉంటా మీకే కష్టం వచ్చినా నేను వచ్చి నిలబడతానని గతంలో చెప్పా ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత కీలకమైన పదవిలో మీ శీనన్న ఉన్నాడన్న విషయం గుర్తు ఉంచుకోండి. మనం దేవుళ్ళం కాదు కదా పొరపాటు సహజం ఏదేమైనా గతంలో నాతో ఉండి మళ్ళీ నాతో ఉంటా అంటూ వచ్చిన ఊకంటి గోపాల్ రావు, వీరబాబు లకు పార్టీలోకి సాదర ఆహ్వానిస్తున్న... బీజేపీ రాముల వారిని రాజకీయాల్లోకి లాగుతుంది. కాంగ్రెస్ గెలిచి రాహుల్ ప్రధాని అయితే హిందువుల మంగళసూత్రాలు తీసి ముస్లిం సోదరులకు ఇస్తారని దుష్ప్రచారం చేస్తు చివరికి భార్య భర్తల మధ్య కూడా చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతు 10 సంవత్సరాలనుండి పరిపాలించిన బీజేపీకి బుద్ధి చెప్పే టైం ఆసన్నమైంది. నామా నాగేశ్వరావు గెలిపించినట్లయితే కేంద్రంలో మంత్రిని చేస్తానని అని చెప్తాడు ఆ పెద్దమనిషి అనడం చూస్తుంటే బీజేపీ బీఆర్ఎస్ అనుబంధం స్పష్టం అవుతుందన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి,సేవ చేసే వ్యక్తి కావాలి...





**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

ప్రజా గొంతుక ఓదెల

ఓదెల మరియు పోత్కపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గ్రామాల్లోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,,అందు బాటులో ఉండే వ్యక్తి కావాలి కానీ దూరంగా ఉండే నాయకులు అవసరం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసి ఆరు గ్యారంటీ ల పేరు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు,బీఅర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని కోరారు.అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా నాయకురాలు దాసరి ఉష, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, గుండేటి మధు, మహేందర్ రెడ్డి, నాయకులు బండారి ఐలయ్య,ఓదెల నరేందర్,సంపత్ రెడ్డి, మద్దెల శ్రీను, మద్దెల నర్సయ్య, పోతర్ల శ్రీనివాస్ ,పోలోజు రమేష్,కనికిరెడ్డి సతీష్,తీర్తాల కుమారస్వామి, బోడకుంట నరేష్, చింతం మోగిళి, చింతం వెంకటస్వామి, బుద్దె పోచెట్టి, బోడకుంట మహేందర్,రాచర్ల కుమార్, మార్క రవి,ఐలయ్య, శ్యామ్, పడాల మల్లయ్య, శ్రావణ్,బోయ సదానందం,అజార్, మీర్జా ఆలీ, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, రాసాల అశోక్, యూసుఫ్, వినయ్, అజయ్, పవన్ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కోటి 51 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 48 లక్షలకు పైగా విడుదల..

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 51 లక్షల 38 వేల 82 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 48 లక్షల 58 వేల 702 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో**

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.6 లక్షల 81 వేల 830 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 5 వేల 500, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 8 లక్షల 59వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 49 లక్షల 41 వేల 922 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 22 లక్షల 90 వేల 90 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 20 లక్షల 61 వేల 710 రూపాయలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 30 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 30 లక్షల 32 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు.

సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 2 లక్షల 79 వేల 380 రూపాయలు విడుదల చేయలేదని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము , అభరణాలపై ప్రతి రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశం నిర్వహించి, ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు, ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని, తనిఖీల సమయంలో



నగదు, ఆభరణాలు జప్తుకు గురైతే ఆందోళన చెందకుండా వాటికి సంబంధించిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పిస్తే వెంటనే విడుదల చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

**భువనగిరి మే 2 ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ లో భాగంగా. వలిగొండ ఎస్సై డి.మహేందర్ ఆధ్వర్యంలో. తనిఖీలు చేస్తుండగా పులిగిల్ల గ్రామానికి చెందిన కొమ్మిడి వెంకట్ రెడ్డి తండ్రి నర్సిరెడ్డి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా 1,60,000 ఉన్నందున వాటిని సీజ్ చేసి నట్లు ఎస్సై డి మహేందర్ తెలిపారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా అత్యవసర నిమిత్తం డబ్బులు తీసుకెళ్లాలనుకుంటే 50వేల రూపాయలు మించి తీసుకు వెళ్ళవద్దని ఒకవేళ తీసుకెళ్లినట్లయితే సరైన ఆధారాలు చూపించాలని ఆయన అన్నారు



# చేవెళ్ల గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం**

**మండలం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కె. భాను**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల)**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కొడుదుటి భాను ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు

అదేవిధంగా వికారాబాద్ జిల్లా ప్రజలకు పరిగి నియోజకవర్గం ప్రజలకు హృదయపూర్వక నమస్కారం.చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి.ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖరిగే,రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ ఎన్నికల్లో భారీ



మెజారిటీతో రంజిత్ రెడ్డిని గెలిపించగలరని కోరి నారు.ఈనెల 13న మనమందరం చెయ్యి గుర్తు మీద ఓటు వేసి గెలుపుంచాలి అన్నారు. అదేవిధంగా మనం కష్టపడి మన సమస్యలపై 5 సంవత్సరాలు పోరాడే నాయకుడు మన డాక్టర్ రంజిత్ అన్న కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కార్యకర్త కష్టపడదాం ఎవరు చెప్పినా చెప్పకపోయినా పిలిచినా పిలవకపోయినా రంజిత్ అన్న గెలుపు కోసం కష్టపడదామని పేర్కొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుంది

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

దేశంలో రాజ్యాంగాన్ని మర్చేందుకు కుట్ర జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆరోపించారు. ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అయన విమర్శించారు.అందుకే 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు చేయలేదని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న రహస్య ఒప్పందం నడిచిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 8 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. ఓటు వేసి రిజర్వేషన్ ను రద్దు చేయించుకుంటారా అని ప్రజలను అడిగారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్ర బీజేపీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆరోపించారు. ఇవి మాట్లాడితే సీఎంపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని రిజర్వేషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. కేసీఆర్ మోదీ తెలంగాణకు ఏం చేయలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోను ఐదు గ్యారెంటీలు అమలు చేశామని తెలిపారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ



బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.

# ఉదన్ రావు పల్లి లో గడపగడపకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం

## మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి , మరియు శివకుమార్ రెడ్డి, యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని ఉదన్ రావు పల్లి గ్రామంలో ఎల్లమ్మ టెంపుల్ ని సందర్శించి ఈరోజు రంజిత్ రెడ్డిని, మూడవ నంబరు హస్తం గుర్తుకు ఓటు వేయాలని మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి.మరియు మాలి శివకుమార్.రెడ్డి యాదవ్ గౌడ్.ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .చేపట్టిన స్కీములు ఎంపీ ఎలక్షన్ అయిపోయే తరుణంలో ఇచ్చిన మాట నిలబెడతానని ముఖ్యమంత్రి చెప్పిన మాటని ప్రతి గడపగడపకు ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి తెలియజేయడం జరిగింది . రంజిత్ రెడ్డి ప్రస్తుతం గుర్తుకు ఓటు వేసి గెలిపించి గ్రామాలలో ఉన్న పనులను సక్రమంగా చేయిస్తామని తెలియజే గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది.అదేవిధంగా ఉపాధి పనిలో పని చేస్తున్న వ్యక్తులను కలిసి ఇప్పుడు వస్తున్న కూలి వేతనం కంటే త్వరలో రోజువారి వేతనం పెరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కలిసి విజయవంతం చేయడం జరిగింది..



# బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి :: ములుగు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 2 : జిల్లాకు కొత్తగా వచ్చిన 200 బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ పి శ్రీజ లతో కలిసి జిల్లాకు కొత్తగా వచ్చిన 200 బ్యాలెట్ యూనిట్ల, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.

ములుగు అసెంబ్లీ సెగ్మెంట్, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 2 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 200 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి సంప్లమెటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన కూడా ఓటింగ్ కు అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశ్యంతో అదనపు బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను కేటా యించడం జరుగుతోందని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారద ర్శకంగా రిజర్వ్ లో వున్న బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల, వి వి పాట్ లు, ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టి నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యాపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, తహసిల్దార్ రవీందర్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ అయితగోని వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే దిశగా ప్రచారం నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, మేతరి శంకర్, రమేష్, యాదయ్య, అంజయ్య వెంకన్న, హరీష్, నరసింహా, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపిస్తే విద్య,వైద్యం ఉచితంగా అందిస్తాం



## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

ప్రజా గొంతుక / మర్రిగూడ నక్క సిరియాళ

పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు ఉచితంగా విద్య- వైద్యం అందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. ఈరోజు మరిగూడ మండలం తమ్మడపల్లె,తిరుగాండ్లపల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం మరియు ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. సిపిఎం పోరాట ఫలితంగానే ఉపాధి హామీ చట్టం వచ్చిందని అయినప్పటికీ రోజు కూలి వంద మాత్రమే ఇస్తున్నారని అన్నారు.సిపిఎం అభ్యర్థులు గెలిపించినట్లయితే ఉపాధి హామీ రోజు కూలి 600 రూ. 210 దినాలు గ్యారెంటీ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. రోజుకు ఒక పార్టీ మారే నాయకులను నమ్మొద్దని దేశాన్ని విచ్చినం చేయడానికి రాజ్యాంగాన్ని తొలగించడానికి కుట్రలు చేసేవాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు.మే 13న జరిగే పోలింగ్ రోజు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మహమ్మద్ జహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, వెంకటయ్య, అంజయ్య, చారి, దామెర లక్ష్మి, ఆయిలు కృష్ణయ్య, ప్రతాపరెడ్డి, అమృత, యాదమ్మ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ను కలిసిన తుప్పతి శ్రీనివాస్



జనగాం జిల్లా తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు తో పట్టభద్రులు గెలిపించాలని జనగాం జిల్లా సీనియర్ తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు, ఉదయం తీన్మార్ మల్లన్న ను అయన కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలవగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగాం జిల్లా అంటే నాకు ఎనలేని ప్రేమ అని ఎమ్మెల్సీ గా గెలవగానే జిల్లా లోని ప్రతి పట్టభద్రునికి అన్ని విధాలా అండగా ఉంటానని అయన అన్నారని శ్రీనివాస్ తెలిపారు, గతం లో ప్రజా సమస్యల పై పోరాటం లో భాగంగా ఎన్నో కేసులను ఎదుర్కొని పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ముందుకు వస్తున్న తరుణం లో భారీ మెజారిటీ తో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని తుప్పతి శ్రీనివాస్ అన్నారు, కార్యక్రమం లో నాయకులు మచ్చ సందీప్ , గుండె శ్రీశైలం , ఓరుగంటి ప్రసాద్ రెడ్డి ,రాకేష్ రెడ్డి , రాజు తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ మండల కేంద్రంలో గల ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్:

నారాయణఖేడ్ నియోజకవర్గం తడ్కల్ మండల కేంద్రంలో గల ఎల్లమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది వారితో పాటు కంగ్టి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ,పెద్ద మల్లారెడ్డి, చిన్న మల్లారెడ్డి,, మనోహర్, తాటి వీరేషం, బాబూసాహేబ్,కృష్ణరెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు. బి రాజు. బాబు పాటిల్ బిరాధర్ విట్టల్ పాటిల్తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం స్పీడ్ పెంచినకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

గురువారం రోజు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న తంగడపల్లి రోడ్లో మునుగోడు ఎమ్మెల్యే,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్ధి చామలకిరణ్ కుమార్ రెడ్డి డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్జి చామలకిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మునుగొడు ప్రాంతాన్ని అన్ని విదాల అభివృద్ది చేస్తానని అన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



మాజీ మంచిర్యాల్ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు విజిత్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /మంచిర్యాల్ నియోజకవర్గం

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంచిర్యాల మున్సిపాలిటీ లోని వార్డు నెం. 02, 13, 14,15 లలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరరు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ స్థానిక ప్రజా ప్రతినిధులు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అనంతరం మంచిర్యాల మున్సిపాలిటీ 3 వ వార్డు లోని తిలక్ నగర్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు 6 గ్యారంటీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు వేసి దొంగ ప్రమాణాలు చేస్తున్నారు. కానీ రేవంత్ రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని అన్నారు.

# విద్యార్థులు ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేయాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



-పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేసిన జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 2 : విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచు కొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023 - 24 పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్ , ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి అవార్డులను ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని ఈ దశలోనే విద్యార్థులు తమ ఉన్నత జీవిత ఆశయాలను ఎంచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.

నేటి విద్యార్థులే రేపటి దేశాన్ని ముందుకు నడిపించే మేధో సంపత్తిగా ఉండాలని, విద్యా ర్థులు ఉన్నత ప్రతిభను కనబరిచి , వారి తల్లిదండ్రుల పేరును, ఉపాధ్యాయుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఇంటర్మీడియెట్ ఫలితాలలో ములుగు జిల్లాను మొదటి స్థానం లో నిలిపిన విద్యార్థిని, విద్యార్థులకు, పాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఇదే జిల్లాలో ఒక కలెక్టర్ గా, ఎస్పీ గా , ఉన్నత అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితా లలో రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సాధించిన టి ఎస్ ఆర్ జె సి కి చెందిన పి.చరణ్ తేజ , రెండవ సంవత్సరం ఫలితాలలో జిల్లా మొదటి స్థానం లో నిలిచిన ఆకుల ఆకాశ్ , వీరి తో పాటు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను , పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో 10/10 ఉత్తీర్ణత సాధించిన 11 మంది పదవ తరగతి విద్యార్థు లకు , ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం, మెమోంటో ప్రదానం చేసి శాలువ తో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సత్యాపల్ రెడ్డి , జిల్లా ఇంటర్మీ డియట్ విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఈ ఓ పాణిని, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత , ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు, తల్లి దండ్రులు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

ప్రతినిధి/జనగామ:

మండలంలోని శామీర్ పేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి పథకం గురించి వివరించి,కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీ ల గురించి తెలిపి మరియు రానున్న ఎన్నికల్లో భారీ ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వల నర్సింగరావు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి తాండ్ర రాములు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కడకంచి వీరమల్లు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ బత్తుల



లక్ష్మీనారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి ఆనందం,మహిళా అధ్యక్షురాలు తాండ్ర కౌసల్య,జిట్ట బాల కుమార్,యూత్ నాయకులు లక్ష్మీప్రసాద్,పృథ్వీరాజ్,కరుణాకర్, రాజు,ఉదయ్,రాజు,శ్రీను,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కా వికాస్ కాదు..దోస్తోంకా వికాస్

**- బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు**
**- ఆ పార్టీని నిలువరించాలి**
**-ఇదే మోడీ ప్రభుత్వ విధానం**
**-రాజ్యాంగాన్ని తొలగించే ప్రమాదం**
**- కార్పొరేట్లకు పన్నులు వేసి ప్రజలకు పంచాలి**
**-అసమానతలు సామాజిక అశాంతికి దారితీస్తాయి**
**- మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మోడీ ప్రసంగాలు**
**- ప్రధాని బీసీ అయితే కులగణన ఎందుకు చేయడం లేదు :**
**నవతెలంగాణతో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**




'సబ్ కా వికాస్ కాదు దోస్తోంకా వికాస్. ఇదే మోడీ ప్రభుత్వ విధానం. కార్పొరేట్ శక్తులు, సంపన్నులపై పన్నులు వేసి సంపదను సామాన్యులకు పంచాలని ప్రతిపక్షాలు చెప్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్యులపై పన్నులు వేసి కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతున్నది. 400కుపైగా సీట్లు వస్తాయంటూ బీజేపీ నాయకుల ప్రచారం ఉత్తిదే. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తొలగిస్తుంది. రిజర్వేషన్లు రద్దవుతాయి. ప్రభుత్వరంగం ధ్వంసమవుతుంది. అందుకే బీజేపీని గద్దెదించడమే దేశ ప్రజల కర్తవ్యంగా ఉండాలి. తెలంగాణలోనూ ఆ పార్టీని నిలువరించాలి.'అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆయన నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే%౫

%'దేశంలో రెండు దశల్లో పోలింగ్ జరిగింది. ఓటింగ్ శాతం తగ్గింది. తగ్గిన ఓటింగ్ శాతాన్ని గమనిస్తే మోడీ పాలనపై ప్రజలకు ఆసక్తి లేదని స్పష్టమవుతున్నది. బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కుపైగా సీట్లు వస్తాయని ఎన్నికలకు ముందు చెప్పారు. మొదటిదశ పోలింగ్ తర్వాత ఆ ఊకదంపుడు ఉపన్యాసాలు ఆగిపోయాయి. ఆ మాటలను ప్రజలు నమ్మడం లేదు. దీంతో కొత్తరకమైన ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు. మతోన్మాద ఆయుధాన్ని వాడుతున్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు. మతప్రాతిపదికన విడదీసి ఓట్లు పొందాలని చూస్తున్నారు. రెండు దశల్లో పోలింగ్‌ను గమనిస్తే బీజేపీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలే ఎక్కువ. అందువల్ల రాబోయే ఐదు దశల్లో ప్రజల మధ్య విభజన సృష్టించి విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు పొందాలని బీజేపీ చూస్తున్నది. ప్రధాని స్థాయికి తగని పద్ధతిలో మాట్లాడుతూ మోడీ దిగజారుడు ప్రచారానికి ఒడిగడుతున్నారు. ఆయన తీవ్రమైన అభద్రతా భావంలో ఉన్నట్టు కనిపిస్తున్నది.'అని రాఘవులు అన్నారు.

'ఈ ఎన్నికల్లో వామపక్షాల బలం తప్పకుండా పెరుగుతుంది. కేరళలో సీట్లు పెరుగుతాయి. ఇండియా కూటమి మద్దతుతో తమిళనాడు, బీహార్, రాజస్థాన్, అస్సాంలలో సీట్లు గెలుస్తాం. బెంగాల్‌లో ఈసారి ప్రాతినిధ్యం వచ్చే అవకాశముంది. సీపీఐ కూడా గతంకన్నా మెరుగవుతుంది. సీపీఐ(ఎంఎల్)కు బీహార్‌లో సీట్లు వస్తాయి. ఈ ఎన్నికల్లో వామపక్షాల ప్రాతినిధ్యం పెరగడం ఖాయం. ఇండియా కూటమి మెరుగైన సీట్లు సాధిస్తుంది. అందులో భాగంగా వామపక్షాల సీట్లు కూడా పెరుగుతాయి.'అని రాఘవులు చెప్పారు.

'మత ప్రాతిపదికన కాకుండా వెనుకబాటుతనం ఆధారంగా అన్ని మతాల్లోని వారికి రిజర్వేషన్లు ఇవ్వాలి. ఇది న్యాయమైంది, శాస్త్రీయమైంది. దీన్ని బీజేపీ వక్రీకరించి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నట్టు చెప్తున్నది. ఈ పేరుతో రిజర్వేషన్లపై దాడి చేస్తున్నది. మతాల మధ్య విభజన సృష్టిస్తున్నది. ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పోతాయన్న భయందోళనను సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్నది. ఇది సంకుచిత స్వభావం తప్ప మరొకటి కాదు. సామాజిక అసమానతలుంటే రిజర్వేషన్లుండాలి. గతంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లను సమీక్షించాలన్నారు. ఇప్పుడు రిజర్వేషన్లకు అనుకూలమని అంటున్నారు. రిజర్వేషన్లకు ఎసరు పెట్టడమే వారి విధానం. సామాజిక న్యాయానికి బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ హాని చేస్తాయి.'అని రాఘవులు విమర్శించారు.

'బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లే కాదు ప్రభుత్వ రంగమూ ఉండకూడదంటూ ప్రణాళిక ప్రకటించింది. నాలుగేండ్లలో 250కిపైగా ప్రభుత్వరంగ సంస్థలను మూసేయడం లేదంటే ప్రయివేటుపరం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వరంగం లేకుంటే రిజర్వేషన్లు ఎక్కడుంటాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వరంగంలో ఉండడం వల్ల వేలాది మందికి ఉపాధి లభించింది, రిజర్వేషన్ల ఫలాలు దక్కాయి. అది ప్రయివేటుపరం అయితే రిజర్వేషన్లుండవు. దానిపట్ల అప్రమత్తంగా ఉండాలి.'అని రాఘవులు చెప్పారు.

'రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల గౌరవం ఉన్నట్టు మోడీ చెప్తున్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మారుస్తారనే భయం ప్రజల్లో ఉన్నది. రాజ్యాంగ మార్పు కోసమే మెజార్టీ సీట్లు అడుగుతున్నామని బీజేపీ నాయకులు అంటున్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ చరిత్ర చూస్తే ఈ రాజ్యాంగం పనికిరాదు, మనుస్మృతే రాజ్యాంగంగా ఉండాలని స్పష్టమవుతుంది. కానీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగమంటే గౌరవం అంటున్నారు. కానీ ఆచరణలో రాజ్యాంగం జపం చేస్తూనే దాన్ని ధ్వంసం చేస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగిస్తారు. ఇప్పటికే రాజ్యాంగ పీఠికను తొలగించాలని చెప్తున్నారు.'అని రాఘవులు అన్నారు.

'ఈడీ, ఐటీ, ఎన్‌ఐఏ, సీబీఐ వంటి సంస్థలను బీజేపీ రాజకీయ సాధనాలుగా వాడుకుంటున్నది. ప్రతిపక్షాలను, విమర్శించే వారిని భయపెట్టే సంస్థలుగా మార్చింది. వాటికి లొంగకుంటే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నది. అందులో భాగంగానే కేజ్రీవాల్, హేమంత్ సోరెన్, సిసోడియా, కవిత అరెస్టు. వారికంటే ముందు మేధావులు ప్రబీర్ పుర్కాయస్థ, నవలఖా, సాయిబాబాను జైల్లో పెట్టారు. అవినీతిని సహించం, అందుకే అరెస్టు చేస్తున్నామని మోడీ అంటున్నారు. ఇది మోసపూరితం. అవినీతి ఆరోపణలున్న వారు బీజేపీలో చేరితే పునీతులవుతున్నారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే అవినీతిపరులున్నట్టు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతిపరులే లేనట్టు ఆ పార్టీ వ్యవహరిస్తున్నది. ఎలక్టోరల్ బాండ్లలో అధిక శాతం రూ.ఎనిమిది వేల కోట్లకుపైగా బీజేపీకి వెళ్లాయి. ఈడీ, ఐటీ కేసులు ఎదుర్కొన్న వారు ఎలక్టోరల్ బాండ్లు కొనేలా భయపెట్టారు. కాంట్రాక్టులు ఇచ్చిన వారికి బీజేపీకి మధ్య క్విడ్‌ప్రోకో జరిగింది. వారికి కాంట్రాక్టులు, బీజేపీకి ఎలక్టోరల్ బాండ్లు వచ్చాయి.'అని రాఘవులు చెప్పారు.

'ఎన్నికల సమయంలో కేరళ సీఎం విజయన్ మీద అవినీతి ఆరోపణలు చేశారు. వామపక్షాలను అప్రతిష్ట పాలు చేశారు. ఫేక్ వీడియోల వెనుక ఉన్నారంటూ రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఇది దుర్మార్గం. సీఎంను అవమానించడమే. ఎన్నికల సమయంలో లబ్ది పొందడానికి ఇవి బీజేపీ చేస్తున్న విన్యాసాలు.'అని రాఘవులు విమర్శించారు

'కేరళలో రెండోదశలో ఎన్నికలు జరిగాయి. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, సీపీఐ(ఎం) ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణం. పరిధిదాటి రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శల స్థాయికి కాంగ్రెస్ నాయకులు దిగజారారు. స్థానిక నాయకులు మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. పక్క రాష్ట్రం నుంచి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయాలు మాట్లాడొచ్చు, తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడితే బాగుండేది. కానీ కేరళ సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ఇంత స్థాయి కలిగిన నాయకుడు ఎవరో రాసి ఇచ్చిన సమాచారాన్ని వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడ్డం సరైంది కాదు. అది ఆయన స్థాయికి తగదు. ఆ వ్యాఖ్యలు బీజేపీని ఓడించాలన్న రాజకీయ కర్తవ్యానికి తోడ్పడవు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అభ్యంతరాలున్నా రాజకీయంగానే వ్యవహరిస్తాం. అందుకే బీజేపీని ఓడించడం కోసం 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం.'అని రాఘవులు అన్నారు.

'తెలంగాణలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) బీజేపీని ఓడించాలన్న రాజకీయ విధానాన్ని ప్రచారం చేస్తున్నాయి. కవిత అరెస్టు తర్వాత బీఆర్‌ఎస్ కూడా బీజేపీ మీద గత్యంతరం లేని పరిస్థితుల్లో మాట్లాడుతున్నది. ఇండియా కూటమి ఏర్పడినపుడు బీఆర్‌ఎస్‌ను కూడా ఆహ్వానించాం. కేరళలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), బెంగాల్‌లో తృణమూల్, సీపీఐ(ఎం) ప్రత్యర్థులుగా ఉన్నాయి. అయినా ఇండియా కూటమిలోనే ఆ పార్టీలున్నాయి. బీజేపీ వ్యతిరేక పోరాటం అంత చిత్తశుద్ధితో బీఆర్‌ఎస్ చేస్తుందా?అనేది ప్రశ్న. అలా కాకుండా పైపైన ప్రచారం చేస్తే బీజేపీకి సహాయపడుతుందనే అపప్రద బీఆర్‌ఎస్ మూటగట్టుకోవాల్సి వస్తుంది.'అని రాఘవులు హెచ్చరించారు.

'భువనగిరిలో సీపీఐ(ఎం) పోటీ చేయడం వల్ల బీజేపీకి లాభం కలుగుతుందన్న వాదన అర్థం లేనిది. ఇండియా కూటమి ఏర్పడినపుడు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ బలంగా ఉంటే కూటమిలోని భాగస్వామ్య పార్టీలను సంప్రదించాలి. తెలంగాణలో కాంగ్రెస్ ఆ బాధ్యతను నిర్వహించాలి. సీపీఐ, సీపీఐ(ఎం)ను సంప్రదించలేదు. సుదీర్ఘ పోరాట చరిత్ర ఉన్న పార్టీ పోటీ చేయకుండా ఉండడం సరైంది కాదు. మేం భువనగిరి సీటు ప్రకటించాక కాంగ్రెస్ పిలిచి మాట్లాడుతుందని ఆశించాం. నామినేషన్ వేశాం. అప్పుడు సంప్రదించారు. నామినేషన్ వేశాక ఉపసంహరించుకోవడం రాజకీయ పార్టీకి గౌరవం కాదు. విరమించుకుంటే ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు ఇస్తారంటూ మీడియాలో వచ్చింది. ఆ పదవులే మా లక్ష్యమైతే భువనగిరిలో పోటీ నుంచి తప్పుకునే వాళ్లం. మా లక్ష్యం ప్రజలు. మా పోటీ భువనగిరిలో బీజేపీని ఓడించడానికే పనికొస్తుంది. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా మా ప్రచారం ప్రజల్లో అవసరమైన చైతన్యాన్ని పెంచుతున్నది. మేం పోటీలో లేకుంటే బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌కు గొంతు లేకుండా పోతుంది. మా పోటీ బీజేపీ ఓటమికి తోడ్పడుతుంది. నామినేటెడ్ పదవి తీసుకోవడం వల్ల మా రాజకీయ ప్రయోజనం నెరవేరదు. బీజేపీని ఎండగట్టే కృషిలో నిమగమయ్యాం.'అని రాఘవులు అన్నారు.

'రాష్ట్రంలో మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌ను చిత్తశుద్ధితో నిర్వహిస్తాం. ఇది కాంగ్రెస్ గెలుపు కోసమే కాకుండా బీజేపీకి దూరంగా ప్రజలను ఉంచేందుకు కృషి చేస్తాం. మేం పోటీ చేస్తే ఎలా ప్రచారం నిర్వహిస్తామో కాంగ్రెస్ నిల్చున్న చోట కూడా అలా చేస్తాం. తెలంగాణలో బీజేపీని బలహీనం చేయడం మా లక్ష్యం. పోరాట చరిత్ర ఉండి లౌకిక శక్తులు బలంగా ఉన్న రాష్ట్రంలో బీజేపీ బలపడటాన్ని అడ్డుకుంటాం. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగట్టే పనిచేస్తున్నాం. అది సహజంగా కాంగ్రెస్‌కు తోడ్పడుతుంది.'అని రాఘవులు వివరించారు.

'దేశం ముందున్న ఒకే ఒక కర్తవ్యం బీజేపీ పీడను వదిలించుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం, లౌకిక వ్యవస్థను కాపాడుకోవడం, సామాజిక న్యాయాన్ని నిలబెట్టుకోవడం, రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడం సులువవుతుంది. దానికి ప్రజలు ముందుకు రావాలి. తెలంగాణ, ఏపీలో ఈ దృష్టితో వామపక్షాలు, కాంగ్రెస్ ఉమ్మడిగా ప్రయత్నం చేస్తున్నాయి. బీజేపీ ప్రగల్భాలు పలికినట్టుగా 400కుపైగా సీట్లు రావడం సాధ్యం కాదు. ఉత్తరాదిన బీజేపీ పట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నది. సీట్లు తగ్గుతాయి. దక్షిణాదిలోనూ సీట్లు పెరగవు. తెలంగాణలో బీజేపీని నిలువరిస్తాం. మళ్లీ గెలుస్తామనే ప్రగల్భాలు ఉత్తమాటలే.'అని రాఘవులు అన్నారు.

'ప్రతిపక్షాలు అధికారంలో వస్తే ఆస్తులను ముస్లింలకు పంచుతారంటూ ప్రధాని మోడీ ప్రచారం చేస్తున్నారు. ఇంకా దిగజారి మంగళసూత్రాలు మిగలనీయరంటున్నారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు మోడీ కట్టబెడుతున్నారు. సబ్‌కా వికాస్ అనేది ఉట్టి మాటలు. సబ్ కా వికాస్ కాదు%౫%దోస్తాన్ కా వికాస్. స్నేహితుల వికాసం కోసం మోడీ పనిచేస్తున్నారు. మోడీ అధికారంలోకి వచ్చినపుడు వెయ్యి కోట్ల ఆస్తి ఉన్న వారు 200 మంది ఉండేవారు. ఇప్పుడు రెండు వేలకుపైగా దాటారు. బిలియనీర్లు 59 మంది ఉంటే 229 మందికి పెరిగారు. వారి నుంచి అదనపు పన్ను వసూలు చేయాలి. లూటీ చేసిన సంపద మీద పన్నులు వేసి ప్రజలకు పంచడం న్యాయమైంది. కానీ సంపన్నులను కాపాడే పనిలో మోడీ ఉన్నారు. దాన్ని వక్రీకరించి సామాన్యుల ఆస్తులను కొల్లగొడతారంటూ ప్రధాని ప్రచారం చేస్తున్నారు. ఇది దిగజారుడు తప్ప మరొకటి కాదు. దేశంలో అసమానతలు తీవ్రమైతే సమాజానికి మంచిది కాదు. సామాజిక అశాంతికి దారితీస్తుంది. అసమానతలు తగ్గించకుండా వాటిని పెంచి ప్రజలను అణచివేసే విధానాన్ని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నది. అసమానతలు తగ్గించడానికి అవసరమైన పన్నుల విధానాన్ని రూపొందించాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.'అని రాఘవులు చెప్పారు.

'దేశంలో కులవ్యవస్థ ఉన్నది. సామాజిక తరగతులకు రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది. కులగణన చేయాలని ప్రతిపక్షాలు, సీపీఐ(ఎం) కోరుతున్నాయి. కానీ బీజేపీ ప్రభుత్వం అది చేయడం లేదు. 2021లో జనగణనతోపాటు కులగణన చేయాలని కేంద్రాన్ని ప్రతిపక్షాలు అడిగాయి. కులగణనకు వ్యతిరేకమంటూ సుప్రీంలో కేంద్రం అఫిడవిట్ ఇచ్చింది. పార్లమెంటులోనూ చెప్పింది. కులగణన చేయకుండా ప్రతిపక్షాలపై నిందలు వేస్తున్నది. ప్రధాని బీసీ అని బీజేపీ నాయకులు చెప్పే స్థాయికి దిగజారారు. కులగణనను ఎందుకు చేయడం లేదు. ఓట్ల కోసం గందరగోళంగా మాట్లాడి ప్రజలను మభ్యపెడుతున్నారు.'అని రాఘవులు అన్నారు.

# అంతర్జాతీయ కోర్టు అన్యాయం!




%గాజాలో పాలస్తీనియన్ల మారణకాండకు పాల్పడు తున్న ఇజ్రాయిల్‌కు జర్మనీ చేస్తున్న ఆయుధ ఎగుమతులు నిలిపివేయాలంటూ నికరాగువా చేసిన వినతిని ఏప్రిల్ 30న అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) తిరస్కరిం చింది. దక్షిణాఫ్రికా దాఖలు చేసిన మరొక వాజ్యంలో మారణకాండ నిలిపివేయాలంటూ అదే కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇజ్రాయిల్ ఏమాత్రం ఖాతరు చేయటం లేదు. అలాంటి నేరదేశానికి ఆయుధాలు సరఫరా చేయవచ్చం టూ జర్మనీకి అనుమతి ఇచ్చిన తీరు న్యాయవ్యవస్థల మీద జనానికి ఉన్న విశ్వాసాన్ని పోగొట్టేది తప్ప మరొకటి కాదు. ఇప్పటికే 35,568 మందిని చంపిన యూదు దురహం కారులు ఇంకెందరినీ బలితీసుకుంటారో ఎన్ని వేల మందిని గాయపరుస్తారో తెలియదు. ఇంకా మిగిలి ఉన్న భవనాలను కూల్చివేస్తూ గాజాను మరుభూమిగా మారుస్తున్నప్పటికీ అంతర్జాతీయ న్యాయస్థానం పాలస్తీనియన్ల పట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్నదనే చెప్పాలి. మరణించిన వారిలో 70శాతంపైగా మహిళలు, పిల్లలే ఉన్నారన్న పచ్చి నిజాలను చూసేందుకు నిరాకరిస్తున్నది. కోర్టు తీరు అక్కడ జరుగుతున్నది మారణ కాండ అని ఇంతవరకు రుజువు కాలేదన్న జర్మనీ వాదనను బలపరచటం తప్ప మరొకటి కాదు. ఆ దుర్మార్గాన్ని నిస్సిగ్గుగా బల పరుస్తున్న పశ్చిమదేశాలు చేస్తున్న వాదనలు కూడా అవే. ఈ కేసులో న్యాయస్థానాన్ని, ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు జర్మనీ అడుగడుగునా ప్రయత్నించటమే కాదు వంచనకు పాల్పడింది.

గతేడాది అక్టోబరులో హమాస్ సాయుధులు ఇజ్రాయిల్‌పై దాడి జరిపినపుడు ఐరాస సహాయ సిబ్బందిలో కొందరు హమాస్‌కు సహకరించారని ఇజ్రాయిల్ ఆరోపించింది. నిజానిజాల నిర్ధారణ కాకుండానే ఇతర నాటో దేశాలతో పాటు పాలస్తీనీయన్లకు ఐరాస చేస్తున్న మానవతా పూర్వక సాయానికి నిధులు నిలిపివేసిన దేశాల్లో జర్మనీ ఒకటి. గాజాలో మారణకాండ జరుపుతున్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదు కనుక తాము చేస్తున్న సాయాన్ని, విక్రయిస్తున్న ఆయుధాలను మారణకాండకు వినియోగిస్తున్నారని చేసిన అభియోగం చెల్లదని అదే జర్మన్లు ఐసిజెలో వాదించారు. భద్రతా మండలి, ఐరాస సాధారణ అసెంబ్లీలో దారుణంపై ప్రవేశపెట్టిన తీర్మానాలు, పాలస్తీనాలో భాగాలైన గాజా, పశ్చిమ గట్టు ప్రాంతాలలో ఇజ్రాయెల్ జరుపుతున్న దారుణాలు జర్మనీకి కనిపిం చటం లేదా ? ఇజ్రా యల్ దిగుమతి చేసుకుం టున్న ఆయుధాలలో జర్మనీ నుంచే 30శాతం వస్తున్నాయి. అమెరికా ప్రథమ స్థానంలో ఉంది. ఆయుధ ఒప్పందాలు అక్టోబరు ముందు చేసుకున్నవని ఒక ముక్తాయింపు, తామిచ్చిన ఆయుధాలు గాజాలో ఉపయోగి స్తున్న రుజువుల్లేవని దబాయింపు, ఇస్తున్న ఆయుధాలు యుద్ధాలకు ఉపయోగించేవి కాదని, మిలిటరీయేతర పరికరాలని బుకాయింపులకు పాల్పడింది. తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడకు అవసరమైన గడ్డి ఎక్కడుం దో చూద్దామని చెప్పినట్లుగా తాము సరఫరా చేసిన ఐదులక్షల మెషిన్ గన్ తూటాలు ఇజ్రాయిల్ మిలిటరీ "శిక్షణ" కోసమని కోర్టుకు తెలిపింది. ఇలాంటివే ఎన్నో వక్రీకరణలు జర్మనీ దాఖలు చేసిన పత్రాల్లో ఉన్నాయి.

ఐరాస శరణార్థుల సాయ సంస్థకు నిలిపివేసిన నిధులను పునరుద్దరిస్తామని, నికరాగువా దాఖలు చేసిన కేసును కొట్టివేయాలన్న వినతిని న్యాయస్థానం తిరస్కరించుతూనే ఆయుధ సరఫరాకు అనుమతి ఇచ్చింది. తక్షణమే ఆయుధ సరపరాల నిలిపివేతకు, సరఫరా చేసిన వాటిని ఉపయోగించకుండా ఆంక్షలు, శరణార్థులకు చేస్తున్న సాయాన్ని కొనసాగించేలా ఉత్తరువుల ఇవ్వాలని నికరాగువా కోరింది. అలా ఇచ్చేందుకు తగినన్ని రుజువులు లేవని కోర్టు పేర్కొన్నది. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయంటూ కడవల కొద్దీ సానుభూతి ప్రకటించిన న్యాయ మూర్తులు మారణకాండలను సమర్ధించ కూడదన్న ఐరాస ఒప్పందంలో భాగస్వామి అయిన జర్మనీ మరొకరు ఎవరైనా దానికి కట్టుబడి ఉండాల్సిందేనంటూ సుభాషితాలు వల్లించారు. శరణార్ధి శిబిరాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ఐరాస సహాయ సిబ్బంది మరణించిన ఉదంతం తెలిసిందే. గాజాలో జరుగుతున్న దారుణాలను అనేక ఐరాస సంస్థలు నివేదిస్తున్నప్పటికీ న్యాయమూర్తులు పట్టించుకోలేదు. తాను ఇచ్చిన ఆదేశాలను అమలు జరప నిరాకరిస్తున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయలేని అశక్తత అంతర్జాతీయ న్యాయస్థానానిది. అందువలన కోర్టులను నమ్ముకొని వేచి ఉండకుండా అమెరికాలో ఉద్యమిస్తున్న విద్యార్థుల మాదిరి ప్రపంచం లోని శాంతి, అభ్యుదయ శక్తులు పెద్ద ఎత్తున కదిలి ఇజ్రాయిల్‌ను, దానికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్య వాదుల మీద ఒత్తిడి తేవాలి, మారణకాండ నివారణకు పూనుకోవాలి.